ప్రజాశక్తి

గురువారం 29 ఫిబ్రవరి 2024 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



విజయవాడ, మచిలీపట్నంలో నమూనా చెక్కులు పంపిణీ చేస్తున్న కలెక్టర్లు ఎస్.డిల్లీరావు, పి.రాజాబా బు

రైతు భరోసా జమ

- ఎన్‌టిఆర్ జిల్లాలో 1.42 లక్షల మందికి రూ.28.73 కోట్లు
- కృష్ణాజిల్లాలో 1.58 లక్షల మందికి రూ.31.90 కోట్లు

ప్రజాశక్తి - విజయవాడ, కలెక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతకు ఆసరాగా నిలిచేందుకు విప్లవాత్మక పథకాలను అమలుచేస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కలెక్టర్లు ఎస్.డిల్లీరావు, పి.రాజాబాబు సూచించారు. వరుసగా ఐదో ఏడాది మూడో విడతగా వైఎస్ఆర్ రైతు భరోసా-పీఎం కిసాన్ సాయంతోపాటు పంట రుణాలకు సంబంధించి సున్నా వడ్డీ రాయితీని రైతుల ఖాతాల్లో నేరుగా జమచేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి లబ్ధి మొత్తాలను రైతుల ఖాతాల్లో జమచేశారు. ఈ సందర్భంగా విజయవాడ కలెక్టరేట్లో కలెక్టర్ డిల్లీరావు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, అధికారులతో కలిసి జిల్లాకు చెందిన రైతులకు మెగా చెక్‌లు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం కింద ఐదో ఏడాది మూడో విడతలో 1,42,011 మంది రైతులకు రూ.28.73 కోట్ల మేర లబ్ధి చేకూరినట్లు తెలిపారు. 30,405 మంది రైతులకు రూ.7.72 కోట్ల సున్నా వడ్డీ రాయితీ అందుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్లు అవుతు శ్రీశైలజారెడ్డి, బెల్లం దుర్గ, రాష్ట్ర కాపు కార్పొరేషన్ ఛైర్మన్ అడపా శేషగిరి, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఎస్‌కే ఆసిఫ్, జైన్ కార్పొరేషన్ ఛైర్మన్ మనోజ్ కొఠారి, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ బండి శివశక్తి పుణ్యశీల, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ డి.దామోదర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ టి.జమల పూర్ణమ్మ, జిల్లా వ్యవసాయ, ఉద్యాన అధికారులు ఎస్.నాగమణెమ్మ, పి.బాలాజీ కుమార్ పాల్గొన్నారు. మచిలీపట్నంలో జరిగిన కార్యక్రమంలో కృష్ణాజిల్లాకు చెందిన 1,58,485 మంది రైతులకు రూ.31.90 కోట్లు, వైయస్సార్ సున్నా వడ్డీ పథకం కింద 40,182 మంది రైతులకు రూ.7.03 కోట్ల మెగా చెక్కులను కలెక్టర్ పి.రాజాబాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఐదేళ్లుగా లక్షా 50 వేల మంది రైతులకు రూ.1,038 కోట్లు అందించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జెసి గీతాంజలి శర్మ, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ రాఘవరావు, కమిటీ సభ్యులు పట్టపు శ్రీనివాసరావు, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ పిన్నింటి మహేష్, దివి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కడవకొల్లు నరసింహారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్.పద్మావతి, డిడి మణిధర్, జిల్లా ఉద్యాన శాఖాధికారి జే.జ్యోతి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బైపాస్ పనులకు బ్రేక్‌లు

- తేలని కోర్టు కేసులు
- పూర్తి కాని భూసేకరణ
- అడ్డంకిగా విద్యుత్ లైన్ల క్లియరెన్స్



ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

విజయవాడ వెస్ట్ బైపాస్ రోడ్డు పనులకు అనేక రకాలుగా బ్రేక్‌లు పడుతున్నాయి. భూ సేకరణ, కోర్టు కేసులు, విద్యుత్ లైన్ల క్లియరెన్స్ వంటివి పూర్తికాలేదు. దీంతో బైపాస్ రోడ్డు నిర్మాణానికి అవాంతరాలు ఎదురవుతున్నాయి. ప్రధానంగా ఏపిట్రాన్స్‌కో, పిజిసిఐఎల్, ల్యాంకో కొండపల్లి పవర్ లిమిటెడ్‌కు చెందిన ఎలక్ట్రికల్ హై టెన్షన్ (ఇహెచ్‌టి) లైన్లకు మార్చడానికి భూసేకరణ చేపట్టాల్సి ఉంది. అయితే నష్ట పరిహారంలో భూ యజమానులకు, ఎన్‌హెచ్‌ఎఐ, కాంట్రాక్టు సంస్థలకు మధ్య ఒప్పందం ఓ కొలిక్కి రాకపోవడంతో భూ యజమానులు గతంలో హైకోర్టును ఆశ్రయించారు. ఈ నిర్మాణం 2021లో ప్రారంభమైంది. ఫిబ్రవరి 2023 నాటికి పూర్తి చేయాల్సి ఉంది. అప్పటికి పూర్తికాకపోవడంతో ఆగస్టు 2023 నాటికి పూర్తి చేయాలని గడువు పొడిగించారు. అదీ పూర్తి కాకపోవడంతో జనవరి 2024 నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు. అదీ కూడా దాటి పోయింది. ఇలా భూసేకరణ సమస్య కారణంగా రైతులు కోరుతున్న నష్ట పరిహారం, కాంట్రాక్టు సంస్థ ఇస్తామంటున్న పరిహారం మధ్య తేడా ఉండటంతో ఎటూ తేలని సమస్యగా మిగిలిపోయింది. ఇది నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఎఐ) ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రాజెక్టు. భారతమాల ప్రాజెక్టులో భాగంగా దీనిని చేపట్టారు. చిన్న అవుటపల్లి నుంచి గొల్లపూడి వరకు ఆరు లేన్ల వరకు రోడ్డు నిర్మాణం చేపట్టారు. ప్రస్తుతం విశాఖపట్నం నుంచి చెన్నై, హైదరాబాద్‌కు రాకపోకలు సాగించే వాహనాలు విజయవాడ నగరం గుండా ప్రయాణించాల్సి వస్తోంది. భారీ వాహనాలు కూడా ప్రయాణిస్తుండటంతో రద్దీ పెరగడంతో పాటు ప్రయాణ సమయం కూడా పెరుగుతోంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే వీటన్నింటికి చెక్ పెట్టొచ్చు. ప్రయాణికులకు ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతోపాటు సమయం కూడా ఆదా అవుతుంది. భారతమాల కింద దాదాపు రూ.1148.40 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టారు. ఎన్‌హెచ్16 (చెన్నై-కోల్‌కతా), ఎన్‌హెచ్ 65 (మచిలీపట్నం-హైదరాబాద్) గొల్లపూడిలో రెండు జాతీయ రహదారులను కలుపుతూ సుమారు 47.8 కిలోమీటర్ల మేర నిర్మాణాలు చేపట్టారు. రెండు విభాగాలుగా విభజించి పనులు ప్రారంభించారు. మొదటిది చిన్న అవుటపల్లి నుండి గొల్లపూడి వరకు 30 కి.మీ.లు, రెండవది గొల్లపూడి నుండి చిన కాకాని వరకు 17.8 కిమీ (గుంటూరు జిల్లా). మొదటిది 89 శాతం, రెండోది 65శాతం వరకు పనులు పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. మొదటి స్ట్రెచ్ కాంట్రాక్టును మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్‌కు ఇవ్వగా, రెండవది అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్, నవయుగ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్‌ల జాయింట్ వెంచర్‌లు దక్కించుకున్నాయి. అయితే భూ యజమానులతో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఇది వరకే చర్చలు జరిపినా పరిష్కారం కాలేదు. దీంతో ఈ బైపాస్ రోడ్డు ఎప్పటికి పూర్తవుతుందో ప్రశ్నార్థకంగా మారింది.

సిఎం పామర్రు పర్యటన వాయిదా

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృష్ణాజిల్లా పామర్రు పర్యటన మార్చి ఒకటికి వాయిదా పడింది. 2023-24 విద్యా సంవత్సరం జగనన్న విద్యాదీవెన నిధులను ఆయన జమ చేయనున్నారు. ఈ పథకం కింద ఇంటర్, డిగ్రీ తదితర కోర్సులు చదివే విద్యార్థులకు పూర్తి ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం అందిస్తుంది. తొలుత ఈనెల 29న సిఎం జమ చేస్తారని జిల్లా అధికార యంత్రాంగం ప్రకటించింది. తాజాగా ఈ కార్యక్రమం శుక్రవారానికి వాయిదాపడింది.

ఒకటి నుంచి ఇంటర్ పరీక్షలు

సిఎం జగన్ విద్యాదీవెన నిధులు జమ చేసే రోజునే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉదయం తొమ్మిది గంటల సంస్కృతం పరీక్ష నిర్వహించనున్నారు. మార్చి ఒకటో తేదీన జిల్లాలోని 20,153 మంది 59 సెంటర్లలో ఈ పరీక్షను రాయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో వెళ్లి రావడానికి ఆటంకం లేకుండా జిల్లా యంత్రాంగం బస్సులు సమకూర్చడానికి ప్రయత్నాలు చేస్తోంది.

గోరా టెక్నో హబ్ ప్రారంభం



గోరా టెక్నో హబ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు, చిత్రంలో డాక్టర్ జి.సమరం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విజయవాడ బెంజ్ సర్కిల్ సమీపంలోని నాస్తిక కేంద్రంలో డాక్టర్ జి.సమరం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గోరా టెక్నో హబ్‌ను కలెక్టర్ ఎస్.డిల్లీరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు, యువతలో శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించి. వారిని నూతన ఆవిష్కరణల దిశగా ప్రోత్సహించే లక్ష్యంతో గోరా టెక్నో హబ్‌ను ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. డా. జి.సమరం మాట్లాడుతూ దేశీయ శాస్త్ర సాంకేతికతల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ప్రొఫెసర్ లక్ష్మీదేవి, ప్రొఫెసర్ నరేష్, డా.జి.మారు, జి.రష్మి సమరం పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ఆర్థిక అక్షరాస్యతతో ఆర్థిక సాధికారత సాధించవచ్చని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. ఆర్‌బిఐ-ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల (ఫిబ్రవరి 26-మార్చి 1) సందర్భంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ డిల్లీరావు.. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ ఎం.శ్రీధర్, ఎల్‌డీఎం కె.ప్రియాంకతో కలిసి ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సప్తగిరి గ్రామీణ బ్యాంకు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యాక్సిస్ బ్యాంక్ చీఫ్ మేనేజర్లు ఎంవీ నాగిరెడ్డి, జీవీ రవీంద్ర, పి.కపాజీ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మేయర్ రాయన భాగ్యలక్ష్మి

స్టాండింగ్ కమిటీలో పలు అంశాలు వాయిదా

ప్రజాశక్తి - విజయవాడ : పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి 2018లో పనిచేసిన ప్రయివేటు టెక్నికల్ స్టాఫ్‌కు చెల్లించాల్సిన బకాయి వేతనాల అంశాన్ని వాయిదా వేస్తూ విజయవాడ నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ తీర్మానించింది. మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన బుధవారం స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలను వాయిదా వేశారు. ఎన్‌టిఆర్ కమర్షియల్ కాంప్లెక్స్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో షాపు నెంబర్ 59, 60, 61,62 షాపుల లీజు అంశం ఆమోదం పొందింది. ఈ షాపులను మూడేళ్ల వరకు లీజు కేటాయిస్తూ తీర్మానించింది.

ఇసుక అక్రమ రవాణాపై నిరసన




ప్రజాశక్తి - నందిగామ : అనుమతులు లేని అక్రమ ఇసుక రవాణాను వెంటనే నిలుపుదల చేయా లని డిమాండ్ చేస్తూ టిడిపి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. నందిగామ మండలం కంచల గ్రామంలో అనుమతులు లేకుండా అక్రమ రవాణా చేస్తున్న ఇసుక లారీలను టిడిపి నాయకులు అడ్డుకున్నారు. టిడిపి నందిగామ మండల అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి మాట్లాడుతూ రాష్ట్ర సంపదను కొల్లగొడుతూ పక్క రాష్ట్రాలకు తరలి వెళ్తున్న కోట్లాది రూపాయల ఇసుక అక్రమ రవాణాను నిలువరించకుండా అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. టన్నుల కొలది ఓవర్ టన్నేజితో భారీగా ఇసుకను లారీలలో అధికార పార్టీ నేతలు తరలిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ ఇసుక రవాణాకు అడుగడుగున అధికార పార్టీ నేతలకు అడుగులకు మడుగులొత్తుతున్న అధికారుల తీరు నిజంగా శోచనీయం అన్నారు. తక్షణమే అక్రమ ఇసుక రవాణా చేస్తున్న లారీలను అదుపులోకి తీసుకొని బాధితులపై శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కంచల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ల పంపిణీ

ప్రజాశక్తి - నందిగామ : ఉత్తర అమెరికా తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయవాడ పార్లమెంట్ టిడిపి నాయకులు కేశినేని శివనాద్ (చిన్ని) సహకారంతో మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో 100 మంది మహిళలకు మంగళవారం ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. నందిగామ పట్టణ ఆర్ఎస్ గార్డెన్స్‌లో ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో విజయవాడ పార్లమెంట్ టిడిపి నాయకులు కేశినేని శివనాద్ (చిన్ని) సహకారంతో మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో 100 మంది మహిళలకు పట్టణ టిడిపి కౌన్సిలర్లు, స్థానిక టిడిపి నేతలతో కలిసి ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉత్తర అమెరికా తెలుగు సంఘం వారికి తానా ఫౌండేషన్ ట్రస్ట్ పుట్టగుంట సురేష్, విజయవాడ పార్లమెంట్ టిడిపి నాయకులు చిన్నికి కృతజ్ఞతలు తెలిపారు.

గ్రంథాలయ అభివృద్ధికి చైర్మన్ కృషి ప్రశంసనీయం


గ్రంథాలయాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జిల్లా గ్రంథాలయం గతంలో కన్నా మెరుగుగా లక్షలాది రూపాయలతో అభివృద్ధి చేసిన చైర్మన్‌కు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి పరచవలసిన ఆవశ్యకత ఉందని ఆమెకు విజ్ఞప్తి చేశారు. సోమవారం విజయవాడలోని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తిప్పరపల్లి జమలపూర్ణమ్మను మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఇటీవల తన అమెరికా పర్యటనలో అక్కడ లైబ్రరీ నిర్వహణ టెక్నాలజీ వినియోగం తదితర అంశాలు చైర్మన్ దృష్టికి తెచ్చినట్లు తెలిపారు. జగ్గయ్యపేట పరిధిలో బుక్ డిపాజిట్ సెంటర్ల ఆవశ్యకత గురించి చైర్మన్‌కి విన్నవించినట్లు తెలిపారు. మేజర్ పంచాయతీల్లో అవసరమైన చోట సెంటర్ల ఏర్పాటుకు సహకరించినట్లు తెలిపారని అన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో గృహోపకరణాలు దగ్ధం



ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ముక్త్యాల గ్రామంలో కోట సమీపంలో భీమా లక్ష్మీ అనే మహిళ ఇంట్లో షార్ట్ సర్క్యూట్‌తో విద్యుత్ ఉపకరణాలు దగ్ధమయ్యాయి. బుధవారం మధ్యాహ్నం ఆమె జగ్గయ్యపేటలో బ్యాంకు పనిమీద వెళ్లారు. ఇంట్లోంచి పొగలు రావడంతో స్థానికులు గమనించి ఇంటి యజమానికి, ఫైర్ స్టేషన్‌కి సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మంటలను అదుపు చేశారు. నష్టం రూ.2.50 లక్షలు ఉంటుందని యజమాని చెప్పారు.

ఎన్‌టిటిపిఎస్ సమస్యపై పురందేశ్వరికి వినతి


పురంధేశ్వరికి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీలోని బిజెపి నేతలు ఎన్ టి టి పి ఎస్ కాలుష్యం గురించి, స్థానికులకు జరుగుతున్న అన్యాయం గురించి మైలవరం బిజెపి కన్వీనర్ నూతలపాటి బాల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో బిజేపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాల క్రితం ప్రారంభించిన సంస్థ నేటికీ ఐదు దశల్లో 8 యూనిట్లుగా 2560 మెగా వాట్ల ఉత్పత్తి చేస్తూ దేశంలోనే అనేక అవార్డులు రివార్డులు సాధించిన సంస్థగా పేరు పొంది స్థానికులకు మాత్రం వాయు, నీటి కాలుష్యాన్నిస్తూ, చుట్టుపక్కల గ్రామాలు మొత్తం బూడిదతో నింపి ప్రజలకేమో ప్రాణాంతకమైన రోగాలు ఇస్తున్నారు. 40 సంవత్సరాలుగా ఈ థర్మల్ సంస్థ చుట్టుపక్కల గ్రామాల వాళ్ళ అనేక రోగాలతో ప్రాణాలు కోల్పోవడమే కాకుండా బూడిద తీసుకెళ్లే వాహనాల వలన అనేక ప్రమాదాలు జరిగే ప్రాణాలు కోల్పోవడం అంగవైకల్యం ఏర్పడిందన్నారు. ప్లాంట్ నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల కొన్ని యూనిట్లు పాతబడిపోవడం, మొదలగు కారణాలతోను మరియు ట్యాంకర్లు లారీలలో తీసుకెళ్లే బూడిద వలన విపరీతంగా కాలుష్యం ఏర్పడుతుందని తెలిపారు. ముందు ముందు ఈ కాలుష్యంతో ప్రజలు ఇక్కడ నివసించే పరిస్థితి లేదని గ్రామాలు ఖాళీ చేసి వెళ్లిపోవడం లేదా ఇక్కడే ఉండి కాలుష్యంతో అనారోగ్యం పాలై మరణాలు సంభవిస్తాయని అన్నారు. స్పందించిన పురంధేశ్వరి కాలుష్యం భారీ పడకుండా అన్ని విధాల ఆదుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. సమస్యపై పోరాడతామని అన్నారు. వినతిపత్రం ఇచ్చినవారిలో మైలవరం బిజెపి కన్వీనర్ నూతలపాటి బాల కోటేశ్వరరావు, మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన చేసిన కె.రాధిక టీ. మాధురి కే. సత్యవతి ఎం కష్ణ మోహన్ చాలా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్‌పై అవగాహన

ప్రజాశక్తి - తిరువూరు : ఆధునిక కాలంలో సైన్స్ పేరుతో అనేక అశాస్త్రీయ అంశాలు సామజిక మాధ్యమాల ద్వారా ప్రచారం అవుతున్నా యని, వాటిని నమ్మి మోసపోవద్దని జనవిజ్ఞానవేదిక జిల్లా (జెవివి) ప్రధాన కార్యదర్శి ఎల్.గంగాధర్ తెలిపారు. మంగళవారం రాత్రి స్థానిక శ్రీసాయి ట్యూషన్ సెంటర్‌లో జనవిజ్ఞానవేదిక ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సైన్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్‌కు వ్యక్తిగత నమ్మకాలతో పని వుండదని, శాస్త్రీయంగా నిరూపణ అయితేనే అది సైన్స్ అవుతుందని ,అటువంటి విషయాలనే జనవిజ్ఞాన వేదిక ప్రచారం చేస్తుందన్నారు. అందుబా టులో ఉన్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని జాగ్రత్తగా ఉప యోగించుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలని జెవివి మండల ప్రధాన కార్యదర్శి డి.సుదర్శన్, మండల అధ్యక్షు డు ఎం.సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా కార్యదర్శి ఎం.రాం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి కృషి : స్వామి దాస్

ప్రజాశక్తి - తిరువూరు : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో మళ్ళీ వైసిపి అధికారంలోకి రాగానే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తుందని ఆ పార్టీ తిరువూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నల్లగట్ల స్వామిదాస్ అన్నారు. స్థానిక జంట సినిమాహాల్స్ సెంటర్‌లో బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా భావన నిర్మాణ కార్మికులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పేద మధ్య తరగతి వర్గాల ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్న జగనన్నకు కార్మికుల కుటుంబాలు తమ సంపూర్ణ మద్దతు తెలపాలని కోరారు. కార్మికుల సంక్షేమ బోర్డ్ పునరుద్ధరణతో పాటు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కాకర్ల మూడి సుందర్ కుమార్, పరసా శ్రీనివాసరావు, మోదుగు ప్రసాదు, వైసిపి పట్టణ అధ్యక్షుడు చలమాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టైలర్స్ దినోత్సవం

ప్రజాశక్తి - తిరువూరు : ప్రపంచ టైలర్స్ దినోత్సవం తిరువూరులో బుధవారం టైలర్లు ఘనంగా నిర్వహించారు. స్థానిక చీరాల సెంటర్ నుండి బోస్ బొమ్మ సెంటర్ వరకు ప్రదర్శన చేసి సూర్య రెస్టారెంట్ ఫంక్షన్ హాల్‌లో సభ నిర్వహించారు. టైలరింగ్ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, అర్హులైన టైలర్స్ అందరికీ జగనన్న తోడు కింద ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేయాలని అసోసియేషన్ నాయకులు కె.సత్యనారాయణ, పలువురు సీనియర్ టైలర్స్ ప్రభుత్వాన్ని కోరారు. **హెల్త్ యూనివర్సిటీ :** నవ్యాంధ్ర విజయవాడ టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 36వ టైలర్స్ డే వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. హనుమంతరాయ గ్రంథాలయంలో జరిగిన ఈ వేడుకలకు అసోసియేషన్ సెక్రటరీ పిల్లి అనిల్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ రావూరి సుబ్బారావు (దత్తా), గొడుగు కృష్ణారెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై, సమాజానికి టైలర్లు అందిస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సిల్వెస్టర్ మిమిక్రీ ప్రదర్శన, లావణ్య బందం భరత నాట్య ప్రదర్శన, కేవీ భాస్కర్ బందం హాస్య వల్లరి సభికులను అలరింపజేశారు.

ఉచిత పశువైద్య శిబిరం

ప్రజాశక్తి - మైలవరం : జి.కొండూరు మండలం హెచ్.ముత్యాలంపాడులో శ్రీ సత్యసాయి సేవా సంస్థ (సీతారాంపురం) వారి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. నందిగామ, మైలవరం పశు వైద్య శాఖ డిప్యూటీ డైరెక్టర్లు కె.వెంకటేశ్వరరావు , హరిహరనాథ్ పశు వులకు పరీక్షలు నిర్వహించి రైతులకు పశువుల పెంపకంపై సలహాలు సూచనలు ఇచ్చారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాజా సంధ్యారాణి, మాజీ జెడ్పిటిసి సభ్యులు కాజా బ్రహ్మయ్య, శ్రీ సత్యసాయి సేవా సంస్థల దత్తత గ్రామాల ఇన్చార్జి టిజెఆర్ గుప్తా, సేవాదళ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

ప్రజాశక్తి- నందిగామ : కేంద్ర ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "వికసిత్ భారత్ సంకల్ప యాత్ర" కార్యక్రమంను నందిగామ మునిసిపల్ కమీషనర్ కె.హేమమాలిని ఆధ్వర్యంలో బుధవారం నందిగామ పురపాలక సంఘ పట్టణ పరిధిలో గల రమణ కాలని , అనసాగారం నందు నిర్వహించారు. సదరు పథకాల ద్వారా లబ్ది పొందిన లబ్దిదారులకు ఆయుష్ మాన్ భారత్ హెల్త్ కార్డులు పంపిణి చేశారు. స్టాల్స్ ఏర్పాటు చేశారు.

ప్రమాద ప్రాంతాల్లో డివైడర్లు మూసివేత

ప్రజాశక్తి విసన్నపేట : మండలంలో ఇటీవల జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు పోలీస్ సిబ్బంది చర్యలు చేపట్టారు. విస్సన్నపేట మెయిన్‌రోడ్‌లో గల అక్కడక్కడ ఉన్న ఓపెన్ డివైడర్లను వాహనాలు వెళ్లకుండా పాదచారులు నడుచుకుంటూ వెళ్లేందుకు మాత్రమే వీలుగా డివైడర్ల మధ్య కొంత భాగాన్ని ఉంచి మూసివేశారు.

పోలీస్‌స్టేషన్ సందర్శన


కౌన్సెలింగ్ ఇస్తున్న పోలీసులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్, పశ్చిమ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మురళీకష్ణ రెడ్డి బుధవారం ఇబ్రహీం పట్నం పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని గంజాయి స్మోకర్స్, అమ్మకందారులకు గంజాయి తాగడం వల్ల అమ్మడం వల్ల కలిగే చెడు ప్రభావాలు, నష్టాలపై అవగాహన కల్పించారు. ఇబ్రహీంపట్నం సీఐ ఎం సత్యనారాయణ ఎస్సైలు పాల్గొన్నారు.

సమిష్టి కృషితో పనిచేయాలి

ప్రజాశక్తి - గంపలగూడెం: మండల వ్యాప్తంగా ఉన్న టైలర్‌లందరూ సమిష్టి కషితో పనిచేస్తే ఫలితాలు వస్తాయని పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. బుధవారం టైలర్స్ డేని పురస్కరించుకొని స్థానిక గాంధీ సెంటర్ నుండి తోట మూల ఓ మామిడి తోట వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టైలర్లు వారి వారి అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాలను టైలర్లు పాల్గొన్నారు. పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయంలో అందజేశారు.

దర్జీల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: దర్జీల (టైలర్స్) ఉన్నతంగా ఉండాలనే ఆకాంక్షతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. పట్టణంలోని ఆర్టీసీ డిపో సెంటర్, సామినేని విశ్వనాథం కార్మిక నగర్‌లో జగ్గయ్యపేట టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసన సభ్యులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. దర్జీలకు ఏటా రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారని తెలిపారు. సభలు, సమావేశాలు నిర్వహించుకోవడానికి గతంలో మీకు సరైన వేదిక ఉండేది కాదని నేడు మన హయాంలో మీ అందరి కోసం ఒక భవనాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం ఉదయభానుని సత్కరించారు.


చెరువు పనులు పరిశీలిస్తున్న సామినేని

పట్టణాభివృద్ధిలో రాజీ లేదు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట పట్టణాభివృద్ధిలో రాజీపడే ప్రసక్తే లేదని ప్రభుత్వవిప్, శాసన సభ్యులు సామినేని ఉదయభాను తేల్చిచెప్పారు. ఎవరెన్ని కుట్రలు చేసి అభివద్ధి పనులకు అడ్డుపడ్డా వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. పట్టణంలోని చెరువు బజార్‌లో రూ.5 కోట్లతో అభివృద్ధి చేస్తున్న ఊర చెరువు అభివృద్ధి పనులను బుధవారం ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ చెరువు రూపురేఖలు మార్చి బోటింగ్, వాకింగ్ ట్రాక్, లైటింగ్, గ్రీనరీ తదితర అన్ని రకాల వసతులను కల్పించ నున్నట్లు ఉదయభాను తెలిపారు.

రోడ్డు ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రహదారులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని భావించి ప్రభుత్వం మారుమూల గ్రామాలకు సైతం బీటీ రోడ్లు, సీసీ రోడ్లు మంజూరు చేస్తోందని ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. రూ.రెండున్నర కోట్లతో నిర్మించిన షేర్ మహమ్మద్ పేట – గండ్రాయి ప్రధాన రహదారిని బుధవారం ఉదయభాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని చెప్పారు. ఇప్పటికే జగ్గయ్యపేట నియోజకవర్గంలో అనేకచోట్ల సీసీ, బీటీ రోడ్లను అభివద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి నరేంద్ర కాంట్రాక్టర్ సురేంద్ర, స్థానిక నాయకులు కమలేష్, శ్రీనివాసరావు, నరసింహారావు, మోరే వినోద్, రామకష్ణ, పాల్గొన్నారు.


రోడ్డును ప్రారంభిస్తున్న సామినేని ఉదయభాను

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం


బంటుమిల్లిలోని కొమ్మారెడ్డి స్కూల్లో...


బంటుమిల్లిలోని సెయింట్ జాన్స్ స్కూల్లో...


గుడ్లవల్లేరు కళాశాలలో...


ఉంగుటూరులోని ఉషారామలో...

ప్రజాశక్తి-బంటుమిల్లి : మండలంలో కొమ్మారెడ్డి హైస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైన్స్ క్విజ్ పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ సైన్స్ వర్కింగ్ మోడల్స్‌ను తయారు చేసి ప్రదర్శించారు. జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని సి.వి. రామన్ చిత్రపటానికి స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ పూల మాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ సైన్స్ అనేది కోవిడ్‌లాంటి మహమ్మారి నుండి వాక్సిన్ రూపంలో ప్రపంచాన్ని కాపాడిందని, ప్రపంచంలోని అనేక సమస్యలకు సైన్స్ సమాధానం చూపిందన్నారు. సైన్స్ క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

అలాగే స్థానిక సెయింట్ జాన్స్ హై స్కూల్ సివి రామన్ చిత్రపటానికి డైరెక్టర్ సాబు జాన్ పూలమాల వేసి నివాళులర్పించారు. సైన్స్ డే సందర్భంగా ఏర్పాటుచేసిన మినీ మైక్రోస్కోప్, చంద్రయాన్ 3 , స్మోక్ సెన్సార్, స్ప్రో కంట్రోల్ నీరు ద్వారా విద్యుత్ ఉత్పత్తి తదితర ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సివి రామన్ జీవిత విశేషాలు శాస్త్రి విజ్ఞానం సాధించిన ప్రగతిని ఉపాధ్యాయుల పాటల ద్వారా వివరించారు. విద్యార్థులకు క్విజ్, టాలెంట్ టెస్ట్ నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఝాన్సీ సాబ్, ఉపాధ్యాయులు పీవీ శ్రీనివాస్, శరత్, శివప్రసాద్ ఎన్ శ్రీను పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ :** దేశీయంగా అభివృద్ధి చేసిన సాంకేతికతో మన దేశం వృద్ధి చెందుతుందని బయోటెక్నాలజీ విభాగ అధిపతి డా సుశీల పేర్కొన్నారు. బుధవారం బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడిచిన దశాబ్దకాలంలో దేశం సాధించిన ప్రగతి చాలా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య మారుతి, సహ ఆచార్యులు డా నవీవ లావణ్య లత, సహాయ ఆచార్యులు డా.సురేష్ బాబు, డా. మాధురి, డా. కిషోర్, డా. స్వరూపరాణి తదితరులు ప్రసంగించారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు** : భూమి పై సైన్సు ప్రతి ఒక్కరి జీవితంలో ఒక ముఖ్యమైనదని భారత్ కు చెందిన ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త అయిన సి.వి.రామన్ ఎఫెక్ట్ ను కనుగొన్న రోజైన ఫిబ్రవరి 28ని జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటారని ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ యనమదల వరప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం వారి ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం, డైరెక్టర్ కుర్రా రాజశేఖరరావు , కళాశాల ప్రిన్సిపల్ జివిఎస్‌కెవి ప్రసాద్, డీన్ డాక్టర్ సిహెచ్ శాంతి రాణి, డాక్టర్ జి సాగర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : స్థానిక ఏఏఎన్ఎం అండ్‌వివిఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ బేసిక్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ ఎస్ సురేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సి.వి. రామన్ సాంకేతిక విద్యార్థులకు ఆదర్శమని అన్నారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ సైన్స్ క్లబ్ వారు నిర్వహించిన పోస్టర్ ప్రజెంటేషన్ సైన్స్ నమూనాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను బహుమతులతో ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ ఎన్. రాజశేఖర్ , ఎగ్జిక్యూటివ్ మేటర్ ఎన్. ఎస్.ఎస్. వి. రామాంజనేయులు, ఎక్కడేమిక్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ జి .వి.వి. సత్యనారాయణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్:** విద్యార్థుల్లోని ఆలోచనాశక్తిని పెంపొందిస్తూ సజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్ ప్రాజెక్టు ఉపయోగపడతాయని ఎంఈఓ-2 సురేష్బాబు అన్నారు, రంగన్నగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు స్వయంగా రూపొందించిన వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టను ప్రదర్శించారు. అందులో స్మార్ట్స్, డోర్ అలారం, విద్యుత్ ఎర్తింగ్ ప్రాజెక్ట్, బురదనీటి నుండి విద్యుత్ తయారీ ప్రాజెక్టు అహూతులను ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎంపీటీసీ పుసులూరి లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కసుకుర్తి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు నాగరాజు, రాంబాబు, మీరావలి, బిశ్రీనివాసరావు, రంగనాయకి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** భారత దేశ భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి.రామన్ “రామన్ ఎఫెక్టు” అనే అద్భుత ఆవిష్కరణ చేసిన దానికి గుర్తుగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించు కుంటున్నామనీ పలువురు వక్తలు వివరించారు. గన్నవరం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షులు మడుపల్లి బాలకష్ణ మూర్తి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టుకు సంబంధించిన చిత్రలేఖనంలో ప్రథమ, ద్వితీయ, తతీయ విజేతలకు వాకర్స్ అసోసియేషన్ నగదు బహుమతులు అందజేసింది. కార్యక్రమంలో లక్నో ఎయిర్ పోర్ట్ మాజీ డైరెక్టర్ ముక్కామల సుబ్బారావు, వాకర్స్ ఇంటర్నేషనల్ సభ్యులు కే.ఎన్.బాబూరావు, అసోసియేషన్ కార్యదర్శి వీసం ప్రసాదరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి :** మండలం విద్యార్థులకు సైన్సు ప్రదర్శన ద్వారా జ్ఞానం ఎంతగానో దోహదపడుతుందని గ్రామ సర్పంచ్ నగుళ్ళ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం చినపారుపూడి గ్రామంలో మండల ప్రజా పరిషత్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రదర్శనను వైజ్ఞానిక్ ప్రదర్శనను గ్రామ సర్పంచి శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు, మండలంలోని అన్ని పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు సందర్శించారు.


వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి జయసూర్య

హత్యాయత్నం కేసులో నిందితుల అరెస్టు

ప్రజాశక్తి-ఉయ్యూరు : వీరమ్మతల్లి తిరునాళ్ల సందర్భంగా ఈనెల 25న ఇరువర్గాల మధ్య జరిగిన గొడవలో బీరుబాటిల్తో దాడిచేసి గాయపరచిన ముగ్గురు ముద్దాయిలను అరెస్టుచేసిన ట్లు గన్నవరం డివిజన్ డీఎస్పీ ఆరిజి జయసూర్య తెలిపారు. ఉయ్యూరు పట్టణ పోలీ స్ స్టేషన్లో బుధవారం విలేకరుల సమావేశంలో కేసుకు సంబందించి వివరాలు తెలియజేశారు. విజయవాడ సనత్నగర్కు చెందిన పాము, ఉజ్వల్ వీరమ్మ తిరునాళ్లకు ఉయ్యూరు వచ్చి వేర్వేరుగా ఆలయ స్థలంలో భోజనాలు పెట్టుకున్నారు. పాము తరపు న విజయవాడ నుంచి వచ్చిన కొండూరు మణికంఠ, (కేటీఎం పండు), కళింగపట్నం మనోహర్ బబ్లు, పాంచాల సాయిసిద్ధు మద్యం సేవిస్తున్న సమయంలో ఉజ్వల్ తరపున వచ్చిన రాజు మనోహర్ వద్దకు వచ్చి సిగరెట్ వెలిగించుకోవడానికి నిప్పు అడుగ గా సిద్దు తను కాలుస్తున్న బీడీ ఇచ్చాడు. అంతట రాజు వారినుద్దేసించి మీరు గంజాయి బ్యాచ్ల ఉన్నారనడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగి సంతోష్ మనోహరు మె డ, పొట్టమీద గాయపరిచాడు. అదిచూసిన మణికంఠ తన చేతిలో ఉన్న బీరు బాటి ల్ పగులగొట్టి దాడిచేయగా సంతోష్కు కుడివైపు మూతివద్దనుంచి చెంప వరకు బల మైన గాయకావడంతో పారిపోయారు. సంతోష్ ఇచ్చిన పిర్యాదుమేర కేసు నమోదుచే సి నిందులకొరకు గాలించగా విజయవాడ-మచిలీపట్నం రహదారపై కంకిపాడు స మీపాన కొండూరు మణికంఠ, కళింగపట్నం మనోహర్, పాంచాల సాయిసిద్దును అదుపులోకి తీసుకుని విచారించగా నేరం ఒప్పుకుటున్నట్టు తెలిపారు. మణి కంఠ పైన పెనమలూరు పోలీస్ స్టేషన్లో రౌడీషీట్, విజయవాడ పటమట పోలీస్ స్టే షేన్ పరిధిలో 2020వ సంవత్సరంలో జరిగిన గ్యాంగ్వార్ కేసులో ప్రధాన నిందితుడు, పటమట, పె నమలూరు పోలీస్ స్టేషన్లలో హత్య, హత్యాయత్నం, దొమ్మి, కొట్లాట, గ జాయి కేసులు ఉన్నట్టు తెలిపారు.

హైస్కూల్‌లో చోరీ

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ :బాపులపాడు మండలం వేలేరు హైస్కూల్లో ఆదివారం రాత్రి జరిగిన చోరీ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వేలేరు హైస్కూల్లో ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి విలువైన వస్తువులను దొంగతనం చేసిన విషయంపై హెచ్ఎం విజయ్ సోమవారం హనుమాన్జంక్షన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా బుధవారం ఎస్సై జనార్ధన్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. హెచ్ఎం కొమ్మా విజయ్ తెలిపిన వివరాల ప్రకారం విద్యార్థులకు ఉపయుక్తంగా దాతలిచ్చిన ల్యాప్టాప్లో పాటు ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్టాప్ మొత్తం రెండూ చోరీకి గురవగా, నూతన భవనానికి కరెంటు నిమిత్తం మంజూరు చేసిన 35వేల విలువైన కరెంటు సామాను, 15వేలు విలువగల 20కి పైగా ట్యూబ్‌లైట్లు చోరీకి గురైనట్లు వివరించారు. హెచఎం ఫిర్యాదు మేరకు ఎస్సై జనార్ధన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

హెచ్ఎంపై ఎంఇఓకు ఫిర్యాదు

ప్రజాశక్తి-ఘంటసాల : మండల పరిధిలోని పాపవినాశనం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న బాలికపై అదే పాఠశాలలో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు అసభ్యంగా ప్రవర్తించారంటూ బుధవారం బాలిక తల్లిదండ్రులు, గ్రామసులు దాడికి యత్నం చేశారు. మంగళవారం బాలిక పట్ల ప్రధానోపాధ్యాయులు అసభ్యంగా ప్రవర్తించటంతో బాలిక ఇంటికి వెళ్లి తల్లితండ్రులు విషయం తెలియజేసింది. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం పాఠశాలకు వచ్చిన ప్రధానోపాధ్యాయుడిని తల్లిదండ్రులు, గ్రామస్థులు నిలదీశారు. ఈ విషయమై ఆయన బుకాయించడంతో దాడికి యత్నించారు. గ్రామ పెద్దలు సముదాయించి ఈ విషయాన్ని ఎంఈఓ దష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై ఎంఈఓ శివశంకర్ రావు మాట్లాడుతూ బాలిక తల్లిదండ్రులు జరిగిన విషయాన్ని తన దష్టికి తీసుకువచ్చారని తెలిపారు. గురువారం ఉదయం పాఠశాలకు వెళ్లి విచారణ జరిపి జిల్లా విద్యాశాఖ అధికారిణికి నివేదిక అందజేస్తామని తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి ఘంటసాల : కృషి విజ్ఞాన కేంద్రం ఘంటశాలలో ప్రకృతి వ్యవసాయంపై రైతులతో, ప్రకృతి సేద్య సభ్యులతో శాస్త్రవేత్తల కిసాన్ చర్చ గోష్టి కార్యక్రమాన్ని వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త బి నవీన్ కేవికేలో గల సమావేశ ప్రాంగణంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా కష్ణా జిల్లా ప్రకతి సేద్య జిల్లా అధికారి కే. పార్థసారథి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి శ్రీలత మట్లాడుతూ ప్రకతి సేద్యం ప్రాముఖ్యత దీనిపై కేవికేలో ఉన్నటువంటి ప్రకృతి వ్యవసాయ ప్రదర్శన క్షేత్రాలు కేవికే చేపడుతున్నటువంటి శిక్షణ అవగహన సదస్సులు, గోష్టిల గురించి క్షుణ్ణంగా వివరించారు. ప్రకతి వ్యవసాయ అధికారి కే పార్థసారథి మట్లాడుతూ ప్రకతి వ్యవసాయంతో ప్రయోజనాలు సమీకృత వ్యవసాయ పద్దతులు, అధిక దిగుబడి దిశగా ప్రకతి సేద్య విధానాలు, దీనితో మానవాళికి చేకురే ప్రయోజనాలు భూమి ఆరోగ్య వివరాలను గూర్చి చర్చించారు. ఉద్యాన శాస్త్రవేత్త వి మంజువాణి, గహ విజ్ఞాన శాస్త్రవేత్త కష్ణవేణి, వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త నవీన్ తదితరులు పాల్గొన్నారు.



ఓట్ల లెక్కింపు కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : కష్ణా యూనివర్సిటీలోని ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పరిశీలించారు.బుధవారం సాయంత్రం ఆయన కృష్ణా యూనివర్సిటీలోని డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ అకాడమీ బ్లాక్ లో గల గ్రౌండ్ ఫ్లోర్ తో పాటు మొదటి రెండు అంతస్తులలో కేటాయించిన ఓట్ల లెక్కింపు గదులు, స్ట్రాంగ్ రూములను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ ఓట్ల లెక్కింపుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన ఎన్నికల అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖర రావు, ముడా విసి వెంకటరమణ, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జ్ఞానమణి, రిజిస్ట్రార్ వీర బ్రహ్మాచారి, బందరు ఆర్డిఓ ఎం వాణి, సర్వే ఏడి వెంకటేశ్వరరావు ఉన్నారు.

విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల విద్యోత్సవాలసందర్భంగా మండల పరిధిలోని ప్రాథమిక ప్రాథమికోత్సవ పాఠశాలలోని బాల బాలికలకు మండల స్థాయిలో జూనియర్, సీనియర్ విభాగాలలో విద్యాపరమైన లెర్న్ ఏ వరల్డ్, డిక్టేషన్, టాలెంట్ టెస్ట్, టేబుల్స్, అభినయ గేయాలు, చిత్రలేఖనం, పద్యాలు క్విజ్ నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులను పలువురు అభినందించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశపు హాలులో విజేతలకు బహుమతులు అందజేశారు. మండల విద్యాశాఖ అధికారి బి ఎన్ గోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిపి కోట విజయ రాధిక, తహసిల్దార్ బి.సుమతి, ఎండిఓ యన్.నాగలక్ష్మీ , మండల విద్యా శాఖాధికారి-2 పరిసే వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

95 మందికి ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనం నందు లైన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు, ఆంధ్ర హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ కాంబినేషన్ బాబు వైద్య బందం సహకారంతో ఉచిత వైద్య పరీక్షా శిబిరాన్ని మాజీ సర్పంచ్ లయన్ వల్లభనేని వెంకట సుబ్బారావు చౌదరి బుధవారం ప్రారంభించారు. శిబిరాన్ని లయన్ సభ్యులు లయన్ ఉచ్చల రవికుమార్ లయన్ జంగం సతీష్ కుమార్ సహకారంతో గుండె, దంత, కంటి, ఎముకలు, చెవి ముక్కు, గొంతు సంబంధించిన వైద్య పరీక్షలను 95 మందికి నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ వైపిసి ప్రసాద్, పోలవరపు వెంకటరావు , ఆర్ సి లయన్ పిఎన్ వి పి విజయ్ బాబు , వల్లభనేని కష్ణ ప్రసాద్ , ట్రెజరర్ మెరుగు పెరుమాళ్ కార్యదర్శి చలసాని శ్రీధర్ మరియు 85 మంది లైన్స్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పల్స్‌పోలియోను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు అందేలా చర్యలు తీసుకోవాలని కవుతరం పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావ్య అన్నారు. ఈనెల 3వ తేదీ జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కార్యకర్తలు, వైద్య సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని ఆరోగ్య కేంద్రం వద్ద బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిలోని చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగా అందేలా చూడాలని అన్నారు.

ఎఫ్‌ట్రానిక్స్‌కు ఇంటెలిజెన్స్ అవార్డు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరానికి చెందిన ఎఫ్‌ట్రానిక్స్ సిస్టమ్స్ ప్రయివేట్ లిమిటెడ్ సంస్థకు సిఐఐ (కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) వారిచే అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్లోబల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) అవార్డు లభించిందని ఎఫ్‌ట్రానిక్స్ సిస్టమ్స్ ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ దాసరి రామకృష్ణ తెలిపారు. బృందావన్ కాలనీలోని సంస్థ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో బుధవారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన న్యూఢిల్లీలో జరిగిన సిఐఐ సమావేశంలో ఉత్తమ టెక్నాలజీ కింద తమ సంస్థకు అవార్డు లభించిందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, మెయింటెనెన్స్ సిస్టమ్ రంగాల్లో తమ సంస్థ అత్యుత్తుమ సేవలను అందిండ కారణంగా అవార్డు లభించిందని తెలిపారు. ఐబిఎం మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ పటేల్ చేతుల మీదుగా తమ సంస్థ ఆర్ అండ్ డి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ భవానీ శంకర్, మార్కెటింగ్ మేనేజర్ మార్కండేయ వెంకట్ అందుకున్నారని తెలిపారు. దేశంలోని వివిధ ఐఐటీలు, పరిశ్రమలకు చెందిన ప్రముఖ నిపుణులతో కూడిన స్వతంత్ర్యజ్యూరీ సంస్థ రెండు దశల వారీగా వందకు పైగా కంపెనీల సొల్యూషన్స్‌ను పరిశీలించిన తరువాత ఎఫ్‌ట్రానిక్స్ సంస్థను ఎంపికచేశారని తెలిపారు. ఇటీవల భద్రత, సమయపాలన, కార్యకలాపాల ప్రణాళికలను



అవార్డు అందుకుంటున్న ఎఫ్‌ట్రానిక్స్ ఉద్యోగి భవానీ శంకర్

మెరుగుపరచడానికి భారతీయ రైల్వే ఎక్కువ దృష్టి కేంద్రీకరించిందని, దీనికి గాను తమ సంస్థ రియల్ టైమ్ డేటాను విశ్లేషించి, సొల్యూషన్స్‌ను అందించినట్లు తెలిపారు. ఎండ్ టు ఎండ్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఫ్లాట్‌ఫారమ్‌పై దేశీయంగా పనిచేసే కండిషన్ మోనిటరింగ్ సొల్యూషన్స్‌ను ఎఫ్‌ట్రానిక్స్ సంస్థ అందిస్తూ అగ్రస్థానంలో కొనసాగుతుందని తెలిపారు. ఎఫ్‌ట్రానిక్స్ వైస్ ప్రెసిడెంట్ దాసరి అన్వేష్ మాట్లాడుతూ ఇంటర్నెట్‌ఆఫ్ థింగ్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, క్లౌడ్, డిజిటల్‌ట్విన్స్ టెక్నాలజీనిఅందించడంలోతమ సంస్థ ముందుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు రావడం పట్ల కంపెనీ సిబ్బందిని అభినందించారు.



చెక్కు అందజేస్తున్న ఎంఎల్‌సి అరుణ్‌కుమార్, తదితరులు

సిఎం సహాయ నిధితో ఆర్థిక భరోసా

ప్రజాశక్తి - నందిగామ : వైద్య ఖర్చుల భారం నిరు పేదలపై పడకుండా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక భరోసా అని ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్ పేర్కొన్నారు. నందిగామలో 16 మంది లబ్ధిదారులకు రూ.24.94 లక్షలు మంజూరైన సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను నందిగామ ఎంఎల్ఎ మ్నొండితోక జగన్ మోహన్ రావు, ఎంఎల్సి మ్నొండితోక అరుణ్ కుమార్ లు లబ్ధి దారులకు అందజేశారు. వైద్యం చేయించుకున్న వారితో పాటు చేయించుకునే వారికి సైతం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తుందని నాయకులు తెలిపారు. ప్రమాదవశాత్తు ఎవరైనా చనిపోయిన ఆ కుటుంబం రోడ్డున పడకుండా వైయస్ఆర్ భీమా పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు.

హిమాలయ ఆప్టికల్స్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : 1935 నుంచి ఆప్టికల్ రిటైల్ రంగంలో అగ్రగామిగా రాణిస్తున్న హిమాలయ బ్రాండు వారసత్వంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హిమాలయ తమ 8వ స్టోర్‌ను విజయవాడ నగరంలోని బెంజ్ సర్కిల్, సాయి నగర్ వద్ద ప్రారంభిస్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధి రాజేష్ వెల్లడించారు. ఖాతాదారుల సంతప్తి మేరకు కంటి దృష్టికి అవసరమైన అనేక అత్యుత్తమమైన కళ్ళ అద్దాలు విలాసవంతమైన కళ్ళ జోళ్ళను హిమాలయ ఆప్టికల్స్ తరతరాలుగా అందిస్తున్నదన్నారు. కంటిచూపునకు కావలసిన అనేక పరిష్కారాలను సూచించుటలో హిమాలయ బ్రాండ్ సుస్థిరత కలిగి ఉందన్నారు. విజయవాడలో ప్రారంభిస్తున్న హిమాలయ ఆప్టికల్ స్టోర్ విస్తృత శ్రేణి కళ్ళ అద్దాలను ప్రదర్శిస్తుందని, సమకాలీన పోకడలకు అనువైన అద్భుతమైన కళ్ళ అద్దాలు సేకరణలు ఇక్కడ అందుబాటులో ఉంటాయన్నారు. విలాసవంతంగా ధరించు స్టయిలిష్ సన్ గ్లాసెస్ నుంచి వైద్యులు సూచించిన ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ వరకు అన్ని రకాల కళ్ళ జోళ్ళు విస్తతంగా ఈ స్టోర్ నందు లభిస్తాయి అని తెలిపారు. రేబాన్, ఒక్లే, వోగ్, కెరేరా, పిలా, ఎంపోరియో ఆర్మని, ఎస్ప్రిరిట్ వంటి 60 పైగా ప్రఖ్యాత బ్రాండ్ల కళ్ళ జోళ్ళు హిమాలయ అందిస్తుందని చెప్పారు.

రాష్ట్రానికి వైసిపి చేసిందేమీ లేదు

ప్రజాశక్తి వీరులపాడు : , జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానుల పేరుతో ఆటలాడుతున్నారని మాజీ హోం శాఖా మంత్రి వసంత నాగేశ్వరరావు విమర్శించారు. మండల పరిధిలోని వెల్లంకి గ్రామంలో ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి చేసిందేమీ లేదని అన్నారు. రాష్ట్రంలో ఉద్యోగాలు లేక యువత వేరే రాష్ట్రాలకు తరలి వెళ్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు సమయంలో ఐటీ సెక్టార్ తీసుకువచ్చి ఎంతోమంది యువతి యువకులు విదేశాల్లో ఉద్యోగాలు చేసే అవకాశాలు వచ్చాయని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రాజెక్టులు శంకుస్థాపన చేస్తున్నారు కానీ ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల చేశారా అని ప్రశ్నించారు. ఆయన వెంట టిడిపి సీనియర్ నాయకులు ఎర్రం రెడ్డి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వసంత నాగేశ్వరరావు

వైసిపి హయాంలోనే బిసిలకు ఉన్నత పదవులు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలో 'బీసీ'లకు ఉన్నత పదవులు, ఉన్నత అవకాశాలు కల్పించింది వైసిపినే అని ఎస్‌సి, ఎస్‌టి బిసి మైనారిటీలకు సముచిత స్థానం తమ హయాంలోనే జరిగిందని ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం వైసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎంఎల్‌సి మాట్లాడారు. నందిగామ మున్సిపాలిటీ చైర్మన్‌గా బీసీ అయిన ఓర్సు లక్ష్మీకి అవకాశం కల్పించామని, గతంలో ఓసి జనరల్ స్థానంలో చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించిన మండవ వరలక్ష్మి మృతి చెందడంతో.. ఆమె స్థానంలో ఎస్సీ మహిళ అప్పటి వైస్ చైర్మన్ గా ఉన్న మాడుగుల నాగరత్నమ్మ ఇన్‌ఛార్జ్ చైర్మన్‌గా చేశామని, దురదృష్టవశాత్తు ఆమె కూడా అనారోగ్యంతో మృతి చెందారన్నారు. మళ్లీ ఎస్సీ, బీసీలకు అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో పాకాలపాటి కిరణ్, ఓర్సు లక్ష్మీ లను వైస్ చైర్మన్‌లుగా చేశామని చేశామన్నారు. నందిగామ మార్కెట్



నూతన ఇన్‌ఛార్జి చైర్మన్‌ను సన్మానించిన ఎంఎల్‌సి, తదితరులు

యార్డ్ చైర్మన్‌గా మైనారిటీ వర్గానికి చెందిన సీనియర్ నాయకులు మస్తాన్ కంచికచర్ల ఎంపీపీగా మైనారిటీలకు, గతంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ బీసీ వర్గానికి చెందిన యాదవ మహిళ మార్త రజిని కి అవకాశాలు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, మున్సిపల్ చైర్మన్ ఓర్సు లక్ష్మి, వైస్ చైర్మన్ పాకాలపాటి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో మహిళల భాగస్వామ్యం పెరగాలి : వక్తలు

ప్రజాశక్తి - విజయవాడ : త్వరలో జరగబోయే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో మహిళల భాగస్వామ్యం పెరగాలని, అన్ని రాజకీయ పార్టీలు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని మహిళా సదస్సులో పలువురు వక్తలు డిమాండ్ చేశారు. మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ సాధికారిత కోసం మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో బుధవారం మహిళా సదస్సు జరిగింది. దీనికి పి విజయ అధ్యక్షత వహించారు. ఐక్యరాజ్యసమితి 2024 మార్చి 8 సందర్భంగా ఇన్‌స్పైర్-ఇన్‌క్యూజన్ థీమ్‌ను ప్రకటించింది. మహిళలకు నాయకత్వ స్థానాల్లో , చట్టసభల్లో రిజర్వేషన్లు, మహిళల ఆర్థిక స్వేచ్ఛ, మహిళలు విద్యా, ఆరోగ్యం, స్వయం ఉపాధి అంశాలపై ప్రసంగించిన వక్తలు కె.ఉషారాణి (ప్రజాశక్తి బుక్‌హౌస్ మాజీ ఎడిటర్), జి. జ్యోత్స్న (సేఫ్ అధ్యక్షురాలు), ఎన్ విద్యాఖన్నా (చైర్మన్ జన శిక్షణా సంస్థాన్) పలు అంశాలపై



మాట్లాడుతున్న కె.ఉషారాణి

మాట్లాడారు. మహిళలకు నాయకత్వ స్థానాల్లో, చట్టసభల్లో రిజర్వేషన్లు, మహిళల ఆర్థిక స్వేచ్ఛ, మహిళలు విద్యా, ఆరోగ్యం, స్వయం ఉపాధి అంశాలను వివరించారు. అన్ని రాజకీయపార్టీలు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సదస్సు కోరింది. మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం టైలరింగ్ స్టూడెంట్స్ ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పలువురు ఐద్వా నాయకులు, కార్యకర్తలు, టైలరింగ్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆర్చరీ పోటీలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నగరంలోని చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమి నందు ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, ఆధ్వర్యంలో యన్‌టిపిసి విజయవాడ నగర స్థాయి ఓపెన్ ఆర్చరీ పోటీలు బుధవారం ఉదయం జరిగాయి. ఈ పోటీలకు గానూ నగరంలోని వివిధ పాఠశాలల నుండి క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థులకు ఉత్సాహంగా ఆనందంగా క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. పోటీలకు ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా క్వాలిఫైడ్ జడ్జీలు బి.శ్రావన్‌కుమార్, బి.వి.రమణ, బి.గోపీచంద్, ఇ.సాహిత్, బి.చంద్రికలు వ్యవహరించారు. ఈ పోటీలను తొలుత ఉమ్మడి కృష్ణాజిల్లా ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షులు వి.వి.వేణుగోపాలరావు తొలి బాణాన్ని సంధించి పోటీలను ప్రారంభించారు. పోటీలు ముగింపు అనంతరం ఎపిఎఎ ప్రధాన కార్యదర్శి చెరుకూరి సత్యనారాయణ, ఉమ్మడి కృష్ణాజిల్లా ఆర్చరీ అసోసియేషణ్ కార్యదర్శి చెరుకూరి కృష్ణకుమారి, కె.జడ్.ఎ.ఎ.కోశాధికారి గొట్టిపాటి ప్రేమ్‌కుమార్ విజేతలకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కోచ్‌లు, సీనియర్ క్రీడారారులు, నగరప్రముఖులు పాల్గొన్నారు.



పోటీలో గెలుపొందిన క్రీడాకారిణికి బహుమతి అందజేస్తున్న కృష్ణకుమారి



పిఎం కిసాన్ కార్యక్రమంలో రైతులు

రైతుల ఖాతాలో నగదు జమ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని గరికపాడు గ్రామంలోని డాక్టర్ కె.ఎల్‌రావు కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.కృష్ణంరాజు ఆధ్వర్యంలో బుధవారం పి.ఎం కిసాన్ 16వ విడత రైతుల ఖాతాలో నగదు జమ కార్యక్రమమును రైతులు వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కష్ణంరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న వివిధ పథకాల గురించి రైతులకు క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు, కే వి కే సిబ్బంది. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సిఎల్ ఆధ్వర్యంలో ఉచిత పైథాన్ టెక్ కోర్సులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : హెచ్.సి.ఎల్. గ్రూప్, ఎడ్‌టెక్ సంస్థ సంయుక్తంగా ఉచితంగా పైథాన్ టెక్ కోర్సులను అందిస్తున్నట్లు సంస్థ ఏరియా ప్రతినిధి ఎం.మాణిక్యమ్ తెలిపారు. పటమటలోని హెచ్‌సిఎల్ సంస్థలో ఉచిత కోర్సులను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో తెలుగులో కోర్సులను అందించడానికి ఇప్పటికే రూపకల్పన చేసినట్లు తెలిపారు. అమూల్యమైన శిక్షణావకాశాలతో పాటు నైపుణ్యతను కూడా పెంపొందించుకునే విధంగా తరగతులు ఉపయోగపడతాయని తెలిపారు. ముఖ్యంగా కళాశాల విద్యార్థులకు ప్రాంతీయభాషా నైపుణ్యం అందించడమే ప్రధాన లక్ష్యంగా చేసుకుని కోర్సులను అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగాన మన రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలోని కళాశాల విద్యార్థులకు కుచితంగా పైథాన్ కోర్సులను అందించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన స్కిల్స్‌ను పెంపొందించి ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించేలా తమ సంస్థ కృషి చేస్తుందని తెలిపారు.

మస్క్యులర్ డైస్ట్రోఫీపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : ప్రపంచ అరుదైన వ్యాధుల దినోత్సవం సందర్భంగా రేర్ జనిటికల్ డిసీజ్ అయిన మెడిసిన్ లేని మస్క్యులర్ డైస్ట్రోఫీ వ్యాధిపై అమరావతి రేర్ డిసీజ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని బిఆర్‌టిఎస్ రోడ్డులో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని శాసన సభ్యులు మల్లాది విష్ణు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడిసిన్ లేని అరుదైన వ్యాధితో బాధపడుతున్నవారు ఎంతో మంది ఉన్నారని వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని అన్నారు. ప్రముఖ న్యూరాలజిస్టు డాక్టర్ అనిల్ కుమార్, ఫిజియోథెరపిస్టు డాక్టర్ ప్రవీణ్ కలపాల మాట్లాడుతూ మస్క్యులర్ డైస్ట్రోఫీ వ్యాధిగ్రస్తులకు ఫిజియోథెరపీ చాలా ఉపయోగపడుతుందని అన్నారు. అమరావతి రేర్ డిసీజ్ ఆర్గనైజేషణ్ డైరెక్టర్ శోభారాణి మాట్లాడుతూ మస్క్యులర్ డైస్ట్రోఫిలోరకాలు ఉన్నాయని, దీనికి గుర్తించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వ్యాధితో బాధపడుతున్న వారికి క్రెడాయ్ సభ్యులు కెవివి. రవికుమార్, జి.ఎస్.ఆర్. మోహన్‌రావు వీల్ చైర్స్‌నుఅందచేశారు. కార్యక్రమంకలో ఐకాన్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ కొండిశెట్టి రాజేంద్ర పలువురు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డును కొనసాగించాలని

భవన నిర్మాణ కార్మికుల నిరాహార దీక్షలు



గన్నవరంలో దీక్ష చేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ బోర్డును కొనసాగించాలని, 1214 మెమోను రద్దు చేసి సంక్షేమ పథకాలు బోర్డు ద్వారా అమలు జరిపించాలని డిమాండ్ చేస్తూ కష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)ఆధ్వర్యంలో తలపెట్టిన రెండు రోజులు నిరాహార దీక్షలు కలక్టరేట్ వద్ద ధర్నా చౌక్ లో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె వి.గోపాలరావు మాట్లాడుతూ బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును వైసిపి ప్రభుత్వం ఉద్దేశ్య పూర్వకంగా పనిచేయించడం లేదన్నారు. వెల్ఫేర్ బోర్డులో వందల కోట్ల రూ.లు నిధులు ఉన్న భవన నిర్మాణ కార్మికులకు ఒక్క సంక్షేమ పథకం కూడా అమలు జరగనీయకుండా మెమో నెం. 1214ను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం దారుణమన్నారు. తక్షణమే 1214 మెమోను రద్దుచేసి భవన నిర్మాణ కార్మికులకు గతం మాదిరిగా సంక్షేమ పథకాలను అమలు చేయాలని లేదంటే రానున్న ఎన్నికలలో వైసిపి ప్రభుత్వానికి కార్మికులు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. సిఐటియు నాయకులు ఎం డి. యునస్ సంగిబావం తెలిపిన ఈ దీక్షల్లో కార్మికులు బండారు.శ్రీనివాసరావు, దుర్గారావు ,సంజీవరావు, నరసింహారావు, చిట్టిబాబు తిరుపతయ్య ప్రవీణ్ కుమార్ లు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న పార్టీలకే రానున్న ఎన్నికల్లో ఓటు వేయాలని సిఐటియు జిల్లా నాయకులు చౌటపల్లి రవి పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ప్రశ్నిస్తూ గన్నవరం మండల కేంద్రంలో బుధవారం చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికులు తమ సంక్షేమ పథకాలు బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలు చెయ్యాలని, 1214 మెమోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత అనేక సందర్భాలలో పోరాడి, ప్రభుత్వానికి వినతిపత్రాలు ఇచ్చినా ప్రభుత్వంలో చలనంలేదన్నారు. రిలే దీక్షలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు బడుగు మరియదాసు, శ్రీనివాసరెడ్డి, చెరువుగట్టు ప్రసాద్, కళ్ళం వెంకటేశ్వరరావు, మిరప నాగేశ్వరరావు, పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పామర్రు నియోజకవర్గ స్థాయిలో మొవ్వ మండల కేంద్రంలో రెండు రోజులు జరిగే రిలే నిరాహార దీక్షలలో భాగంగా బుధవారం మొదటి రోజు రిలే నిరాహార దీక్షలను బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వేము పెదబాబు కార్మికుల మెడలో పూలమాలలు వేసి నిరాహార దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల వివిధ పథకాలు అమలు చేయాలని, మెమో నెంబరు 1214 ను రద్దు చేయాలని కోరారు. దీక్ష శిబిరంలో ఎస్ కే అల్లా బక్ష, సిహెచ్ సుబ్రహ్మణ్యం, ఓరుగంటి బాబురావు, కాకి రాజశేఖర్, ఇంటి రాజు, ఏనుగు శ్రీనివాసరావు (కొండలు), ఇటికల ఏసు పాదం, బుద్దుల మురళి, మన్నే మోహన్ తదితర బిల్డింగ్ కార్మికులు పాల్గొన్నారు. దీక్షా శిబిరాన్ని కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు, సిఐటియు జిల్లా వైస్ ప్రెసిడెంట్ బడుగు గంగాధర ప్రసాద్ తదితరులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. **ప్రజాశక్తి పెడన :** భవన నిర్మాణం కార్మిక సంక్షేమ బోర్డును వెంటనే అమలు చేయాలని శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్(సిఐటియు) పరుచూరి ధనశ్రీ అన్నారు. బుధవారం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ పార్క్ వద్ద రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పరుచూరి ధనశ్రీ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు పలు రకాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఉపాధ్యక్షులు రవి, సహాయ కార్యదర్శి మాజేరు శ్రీనివాసరావు, సిఐటియు పట్టణ కార్యదర్శి పంచల నరసింహారావు, బంటుమిల్లి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కాగితి శ్రీనివాసరావు, కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు గొల్లపల్లి నాగ శేషుబాబు తదితరులు ఈ దీక్షలో పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను సిఐటియు పట్టణ కార్యదర్శి తమ్మిశెట్టి లక్ష్మణరావు ప్రారంభించారు. బుధవారం స్థానిక గుడివాడ ఆర్డిఓ కార్యాలయం వద్ద భవన నిర్మాణ కార్మికులు రెండు రోజుల రిలే దీక్షలను చేపట్టారు. ఈ రిలే నిరాహారదీక్షలలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షలు రేపాని కొండ, గుడివాడ తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సీతారామయ్య, ప్లంబర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కె రాజు, కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు కృష్ణ, భవన నిర్మాణ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు మూడెడ్ల నారాయణ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ జేమ్స్, తాపీ వర్కర్స్ యూనియన్ పట్టణ ఉపాధ్యక్షుడు గౌస్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు మండలి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ దీక్షలకు దళిత నాయకులు కొమ్ముల సురేష్ మద్దతు తెలిపారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** తాసిల్దార్ కార్యాలయం ఎదుట అవనిగడ్డలోని ప్రధాని రహదారిపై రిలే దీక్షలు చేపట్టారు. దీక్షలను సిఐటియు నాయకులు బండి ఆదిశేషు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి కరిముల్లా భవనిర్మాణ కార్మిక సంఘం నాయకులు యాసం శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ దీక్షలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు అన్నపురెడ్డి నాగేశ్వరరావు, సిరివెళ్ల రాజశేఖర్, కొలుసు శ్రీనివాసరావు, ఎస్ కే ఏ రహీం, బందెల రవి, ధరావతు బదు, కంచర్ల నాగరాజు, ఎస్ కే బాబు, చెరుకూరి శ్రీనివాసరావు, మద్దాల రవి తో పాటు మొత్తం 15 మంది దీక్షలో పాల్గొన్నారు. వీరికి టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండ లి వెంకట్ రామ్ దీక్ష శిబిరానికి వచ్చి సంఘీభావం తెలిపారు. అదేవిధంగా జనసేన పార్టీకి చెందిన జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు దీక్ష శిబిరం వద్దకు వచ్చి సంఘీభావం తెలిపారు. **ప్రజాశక్తి హనుమాన్ జంక్షన్ :** బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ ప్రధాన కూడలి వద్ద రెండు రోజులు జరిగే రిలే నిరాహార దీక్షలలో భాగంగా బుధవారం మొదటి రోజు రిలే నిరాహార దీక్షలను బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజనాల సురేష్, సిఐటియు అధ్యక్షుడు బేతా శ్రీనివాసరావు కార్మికుల మెడలో పూలమాలలు వేసి నిరాహార దీక్షను ప్రారంభించారు. ఈ దీక్షల్లో సిఐటియు మండల కార్యదర్శి నల్లి ఆంజనేయులు, బిల్లింగ్ రంగం, టౌన్ కార్యదర్శి వడ్డిగిరి, నోచర్ల నాగేశ్వరరావ, రైతు సంఘం నాయకులు తోట సాంబశివరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కోరం రవి,చింతా వీర వెంకట సత్యనారాయణ, బిల్డింగ్ మండల కార్యదర్శి అబ్దుల్లా,సురేష్, ముఠా నాయకులు పాల్గొన్నారు.



గుడివాడలో...



మొవ్వలో...



మచిలీపట్నంలో...



పెడనలో...



అవనిగడ్డలో.



హనుమాన్‌జంక్షన్‌లో..

పెడన మున్సిపల్ కమిషనర్‌గా వెంకటరామయ్య నియామకం



కలెక్టర్‌ను కలిసిన కమిషనర్

ప్రజాశక్తి-పెడన : పెడన మున్సిపల్ కమిషనర్‌గా బి.వెంకట రామయ్య బుధవారం నియమితులయ్యారు. ఈ సందర్భంగ ఆయన జిల్లా కలెక్టర్ పి. రాజబాబును మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం మున్సి పల్ కార్యాలయాన్ని చేరుకుని పదవి బాధ్యతలు చేపట్టారు. ఈయన నెల్లూరు జిల్లా వెంకటగిరి మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసే బదిలీపై ఇక్కడికి వచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి, కౌన్సిలర్లు కటకం ప్రసాద్ సిరివెళ్ల జయేశ్, పిచ్చుక సతీష్ బాబు, మట్ట శివ పావని, బాబూలాల్ తోపాటు పలువురు కౌన్సిలర్లు సిబ్బంది కమిషనర్‌ను కలిసి పుష్పగుచ్చాలను అందజేశారు.



కెయుతో సిలికాన్ ఆంధ్రా విశ్వవిద్యాలయం ఎంఒయు

- విద్యా, పరిశోధనా రంగాల్లో సహకారం

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : కృష్ణా విశ్వవిద్యా లయం అమెరికాలోని సిలికాన్ ఆంధ్రా విశ్వవిద్యాలయంల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. విద్యా, పరిశోధనా రంగాలలో పరస్పర అవగాహన కోసం ఈ ఒప్పందం దోహదం చేస్తుంది. కష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి ప్రత్యేక చొరవతో రెండు విశ్వవిద్యాలయాలు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశాయి. బుధవారం ఉపకులపతి ఛాంబర్లో ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి సమక్షంలో రిజిస్ట్రార్ డా పి వీర బ్రహ్మచారి, సిలికాన్ ఆంధ్రా విశ్వవిద్యాలయం అధ్యక్షులు కూచిభొట్ల ఆనంద్ లు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి మాట్లాడుతూ ప్రతిపాదన చేసిన వారం రోజుల స్వల్ప వ్యవధిలో రెండు విశ్వవిద్యాలయాలు ఒప్పందం చేసుకోవడం శు భపరిణామం అన్నారు. సిలికాన్ ఆంధ్రా విశ్వవిద్యా లయం అధ్యక్షులు కుచిభోట్ల ఆనంద్ మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ విభాగం లో ఎన్నో అవకాశాలు వున్నాయి అని, ప్రతి ఏడాది కష్ణా విశ్వవిద్యాలయం సూచించిన ఐదుగురి విద్యార్థులకు తమ విశ్వవిద్యా లయంలో ఉచిత విద్య, శిక్షణ, ఇంటర్న్‌షిప్ అందిస్తామన్నారు. విశ్వవిద్యాలయ ఆర్థిక గణాంక అధికారి రతన్, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య సుందర కష్ణా, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారీ, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రాంబాబు, కంప్యూటర్ సైన్స్ విభాగం సహా ఆచార్యులు డా కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

నేడు వీరమ్మతల్లి శిడిబండి

ప్రజాశక్తి-ఉయ్యూరు : వీరమ్మతల్లి శిడిబండి వేడుక గురువారం అత్యంత వైభవం నిర్వహించ నున్నారు. తిరునాళ్ళలో 11వ రోజు జరిగే అమ్మవారి శిడిబండి వేడుకకు అత్యంత ప్రాముఖ్యత సంతరించుకుంది. అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం వివాహానికి సిద్ధంగా ఉన్న దళిత కుటుంబానికి చెందిన ఓ యువకుడిని శిడిబండికి కట్టిన ఉట్టి బుట్టలో కూర్చుండబెట్టి ఆల య ప్రదిక్షణ చేయించడం పరిపాటి. శివాలయం కొబ్బరితోట సమీపంనుంచి డప్పు వా యిద్యాలు, మేళతాళల మధ్య వేలాది భక్తుల హారతులు అందుకుంటూ, చలువ బిం దెల నీటి వారబోతలతో ఊరేగిపుంగా ప్రధాన సెంటర్, ఊయల స్థంబాల నుంచి శిడి బండి ఆల యానికి చేరుకుంటుంది. ఈవేడుక తిలకించేందుకు పలు ప్రాంతాలనుంచి భక్తులు వేలాదిగా తరలివస్తారు.

పట్టిష్ట పోలీసు బందోబస్తు : శిడిబండి వేడుకకు పెద్దయెత్తున పోలీసు బందో బస్తు ఏర్పాటుచేస్తున్నట్టు గన్నవరం డీఎస్పీ తెలిపారు. ఇద్దరు డీఎస్పీలు, ఐదుమంది సీఐలు, 12 మంది ఎస్సైలు, రెండు వందలు స్చింది. ప్ర త్యేక బలగాలతో బందోబస్తు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

రెండోరోజు టెట్ పరీక్షలు

ప్రజాశక్తి పెడన : జిల్లాలో టెట్-2024 పరీక్షలు రెండో రోజు ప్రశాంతంగా జరిగాయి. బుధవారం ఉదయం బ్యాచ్‌లో 1808 మంది అభ్యర్థులకు గానూ 1527 మంది హాజరు కాగా 281 మంది హాజరుకాలేదు. మధ్యాహ్నం బ్యాచ్‌లో 1809 మంది అభ్యర్థులకు గానూ 1523 మంది హాజరు కాగా 286 మంది అభ్యర్థులు హాజరుకాలేదు. జిల్లా పరిశీలకులు కె శ్రీనివాసరెడ్డి కానూరులోని అయాన్ డిజిటల్ ఇన్‌స్టిట్యూట్, శైలేష్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బందం నందమూరులోని వాసవీ ఇంజనీరింగ్ కళాశాలను పరిశీలిం చారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు వారు తెలిపారు.

వైసిపిలో చేరడం లేదు : మండలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : మాజీ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్ వైసీపీలో చేరుతున్నట్టు వస్తున్న ప్రచారాన్ని నమ్మరాదని ఆయన తనయుడు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు మండలి వెంకట్ రామ్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ నుంచి ఆహ్వానం వచ్చిన మాట వాస్తవమేనని కానీ వైసీపీలో తాము చేరడం లేదని తెలిపారు. అవాస్తవ ప్రచారాలు పత్రికలలో వచ్చిన వార్తలు కానీ సోషల్ మీడియా ద్వారా వస్తున్న వార్తలు గాని నియోజకవర్గ ప్రజలు ఎవరూ నమ్మొద్దు అంటూ వెంకట రామ్ తెలిపారు.

రిక్షా కార్మికులకు టాప్‌కవర్లు పంపిణీ

ప్రజాశక్తి-మోపిదేవి : శ్రీరామా వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్‌కిషోర్ నాయుడు రిక్షా కార్మికులకు అవసరమయ్యే టాప్ కవర్లను పంపిణీ చేశారు. మోపిదేవి సెంటర్లో తోట శ్యామ్ కిషోర్ నాయుడు బుధవారం సాయంత్రం పదిమంది రిక్షా కార్మికులకు టాప్ కవర్లను అందించారు. శ్యామ్ కిషోర్ రిక్షాలకు అందించిన టాప్ కవర్లపై ముద్రించిన కొటేషన్లు పలువురిని విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ ఏడుకొండలు, కోసూరు రామాంజినేయులు, విశ్వనాథపల్లి వేణు, రాజులపాటి నాగేశ్వరావు రావు, తోట నరసింహ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE FAMILY JUDGE COM XIV ADDL. DISTRICT AND SESSION JUDGE AT VIJAYAWADA
FCOP No. 57/2022

Between :
Kona Anjana Devi .... Petitioner
AND
Kona Venkata Naga Malleswara Rao .... Respondent
S/o Gopala Rao, C/o. R/o D.No. 39-12/1-18, Datti Kanakayya Street, Opp. M.K. Gandhi School, Labbipet, Vijayawada-10

పై నెంబరు పిటీషన్‌ను పిటీషనర్, రెస్పాండెంట్‌పై విడాకులు మంజూరు చేయు నిమిత్తం దాఖలు చేయగా శ్రీ కోర్టువారు సదరు రెస్పాండెంట్‌కు నోటీసు నిమిత్తం వాయిదా ది. 5-3-2024వ తేదీకి వేసియున్నారు. కావున సదరు రెస్పాండెంట్ పైన ఉదహరించిన శ్రీ కోర్టువారు నందు ఉదయం 10-30 గం.లకు హాజరై ఆక్షేపణలున్న తెలుపుకొన వలెను. లేనిచో పరోక్షమున తీర్మానించబడును.

విజయవాడ. **Kona Anjana Devi**
ది.15-2-2024 **Petitioner**

IN THE COURT OF IIND ADDL. DISTRICT JUDGE CUM MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL, KURNOOL AT: ADONI
I.A. No.120/2024 IN M.V.O.P. NO. 18/2022

K. Noor Mahammad @ Noor Mahammad ... Petitioner
Vs
Mallipeddi Venkateswaa Raoand 2 Others ... Respondents

NOTICE TO THE RESPONDENTS NO. 1 AND 2

To
Respondent No.1.
Mallipeddi Venkateswara Rao S/O Late Raghuramaiah, Hindu, Aged about 55 Years, Driver of lorry bearing No. AP 16 TX 8339, H.No. 21-187, NTR Arch, Nearby Vijayawada City, Krishna Dist.
Respondent No.2
Sakhamuri Sreeekanth
S/o S. Venkateswara Rao, Hindu, Aged about 44 Years, Owner of lorry bearing No. AP 16 TX 8339, H.No. 5-121, Nehru Nagar, Yanamandala Street, Bapulapadu Mandal, Krishna Dist.

Where as the above named petitioner filed petition Under Section 166 (1) (A) of Motor Vehicles Act for claiming compensation against yours for the injuries sustained by the petitioner. Hence you are hereby required to appear before this court on 14.03.2024 at 10.30 AM in person or through an advocate and answer the said claim petition, otherwise the matter will be decided exparte.

(By Court Order)

V. Lakshmaiah,
B.Com, B.L., Advocate,
Yemmiganur Town, Kurnool Dist.

మహారాజశ్రీ విజయవాడ 7వ అదనపు జిల్లాజడ్జి కోర్టు నందు
I.A. 1020/2022
IN
O.S. 155/2016

బిట్వీన్:
నల్లమోతు మధుబాబు ... పిటీషనర్ / వాది
మరియు
నల్లమోతు కనకదుర్గ (డైడ్) మరియు ఇతరులు .... రెస్పాండెంట్లు

టు,
3వ రెస్పాండెంట్:
జాలాది సుస్మిత, తండ్రి శ్రీనివాసరావు, ఫ్లాట్ నెం. ఎస్‌ఎఫ్-2, కె.పి.ఆర్. టవర్, సాయిబాబా గుడి రోడ్డు, ప్రసాదంపాడు గ్రామం, విజయవాడ.

ఓ.యస్. 155/2016 దావాను వారి పార్టీషన్ కొరకు అతని తల్లి మరియు సోదరిపైన దాఖలు చేయడమైనది. సదరు దావా పెండింగులో వుండగా 1వ ప్రతివాది అయిన నల్లమోతు కనకదుర్గ చనిపోవుట చేతను, జాలాది సుస్మితను కూడా అవసరమైన పార్టీగా చేర్చవలసినదిగా ఐ.ఎ. 1020/2022ను దాఖలు చేయడమైనది. సదరు ఐ.ఎ. 1020/2022 నందు 3వ రెస్పాండెంటు అయిన జాలాది సుస్మితకు సదరు ఐ.ఎ. 1020/2022 నందలి విషయములు తెలియజేయగల ందులకు నోటీసు నిమిత్తమై వుండగా కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఈ ప్రకటన చేయడమైనది. సదరు ఐ.ఎ. 1020/2022 ఇన్ ఓ.యస్ 155/2016 ది : 12-3-2024న వాయిదా అయివున్నది. కావున జాలాది సుస్మిత, తండ్రి శ్రీనివాసరావు గారు ది. 12-3-2024న కోర్టువారి ముందు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరయి తమ అభ్యంతరములు తెలుపవలసినది. లేనియెడల వారి పరోక్షమున సదరు ఐ.ఎ. 1020/2022 తీర్మానించబడునని తెలియజేయటమైనది.

శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం

ఇట్లు
కె.జోగేశ్వరరావు,
అడ్వకేట్ ఫర్ పిటీషనర్,
విజయవాడ. **గవర్నరుపేట, విజయవాడ.**
ది.29-2-2024 సెల్ : **9393434471.**

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT GUDIVADA
S.O.P. No. 1 of 2024

Between:
1. **Kolli Jaya Rani**
2. **Kolli Chandan**
(2nd respondent is being minor rep. by 1st respondent who is mother of 2nd respondent as natural guardian) ...Petitioners
And:
1. **TATA Projects Ltd.,** Rep. by its General Manager
2. **Kolli Swarna Kumari** ...Respondents

GENERAL NOTICE

The publication in general are hereby informed that the above named petitioners filed the above petition to issue Succession Certificate in favour of petitioners enabling them to grant schedule mentioned benefits from 1st respondent i.e., TATA Projects Ltd., Rep. by its General Manager the claim amount in their names, which are the family pension and educational aid as successors to deceased Kolli Srinvasa Rao, S/o. Late Kolli Tata Rao, Gudlavalleru Village & Mandalam. The above matter stands posted to **06-03-2024.** Therefore, the public in general are hereby informed that if anyone having objections in the above matter,please appear before the Hon'ble Court on **06-03-2024** at **10.30 A.M.**, and intimate the objections, failing which the matter will be decided exaparte in your absence.

(By the Order of the Hon'ble court)
MANDAVA RAJESH, M.A.,LL.B
Advocate, Gudivada

మహారాజశ్రీ తిరువూరు అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ. ఎ నెం.11/2024 ఇన్ ఓ.ఎస్ నెం. 15/2024

బిట్వీన్ :-
కొల్లిపర రామ వెంకట నాగకృష్ణార్జున్ ..... పిటీషనరు/ వాది
మరియు
శ్రీమతి దూపగుంట్ల లక్ష్మీకుమారి ... రెస్పాండెంట్ /ప్రతివాది

టు:
రెస్పాండెంట్ / ప్రతివాది:- దూపగుంట్ల లక్ష్మీకుమారి భర్త రమేష్ బాబు అనే వీరవెంకటరమేష్ బాబు హిందువు, వయస్సు 45 సం॥లు, గృహిణి & ఆస్తులు, ఇంటి నెం. 3-47, కేరాఫ్ విజయవాసవి క్లాత్ & రెడీమేడ్ షోరూం, కంభంపాడు, ఏ. కొండూరు మండలం, ఎన్.టి.ఆర్.జిల్లా, తిరువూరు ప్రిన్సిపల్ జెసిజెసి, సెల్ నెం.9885984664.

ఈ పిటీషన్ లో రెస్పాండెంట్/ప్రతివాది ఆస్తిని జప్తు చేయుటకు దాఖలు చేసిన పిటిషన్ లో రెస్పాండెంట్/ప్రతివాదికి నోటీసు అమలు జరుగు నిమిత్తము ఎన్ని మార్లు బేటా చెల్లించిననూ రెస్పాండెంట్/ ప్రతివాదికి నోటీసు అమలు జరిగియుండలేదు. కావున శ్రీ కోర్టు వారు రెస్పాండెంట్/ ప్రతివాదికి నోటీసును పత్రికా ముఖముగా ప్రచురణ పరిపించుట ద్వారా అమలు జరుపుటకు ఉత్తర్వులు దయచేయించియున్నారు. కావున రెస్పాండెంట్/ ప్రతివాది ది. 25.03.2024వ తేదీన ఉదయం గం. 10.30 ని॥లకు తాను స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై కోర్టు వారికి తన సంజాయిషీని తెలుపుకొనవలసియున్నది. వాయిదా రోజున రెస్పాండెంట్/ ప్రతివాది కోర్టుకు రాని ఎడల శ్రీ కోర్టు వారు రెస్పాండెంట్/ ప్రతివాదిని ఎక్స్ పార్టీ చేసి తన పరోక్షమందు పిటీషన్‌ను తీర్మానించెదరని శ్రీ కోర్టు వారి సంజాయిషీ పొంది పత్రికా ముఖముగా ప్రచురణ చేయించడమైనది.

(కోర్టు వారి అనుమతితో)
వాయిదా: ది.25-03-2024
శ్రీ నాగుబండి రామకృష్ణ,
తిరువూరు **అడ్వకేట్, తిరువూరు.**
27.02.2024 సెల్.నెం. **9885636625**

మహారాజశ్రీ తిరువూరు అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్ నెం. 15/2024

బిట్వీన్ :-
కొల్లిపర రామ వెంకట నాగ కృష్ణార్జున్ ..... వాది
మరియు
శ్రీమతి దూపగుంట్ల లక్ష్మీకుమారి ... ప్రతివాది

టు:
ప్రతివాది:- దూపగుంట్ల లక్ష్మీకుమారి భర్త రమేష్ బాబు అనే వీరవెంకటరమేష్ బాబు హిందువు, వయస్సు 45 సం॥లు, గృహిణి & ఆస్తులు, ఇంటి నెం. 3-47, కేరాఫ్ విజయవాసవి క్లాత్ & రెడీమేడ్ షోరూం, కంభంపాడు, ఏ. కొండూరు మండలం, ఎన్.టి.ఆర్.జిల్లా, తిరువూరు ప్రిన్సిపల్ జెసిజెసి, సెల్ నెం.9885984664.

ఈ దావాలో ప్రతివాదికి సమను అమలు జరుగు నిమి త్తము ఎన్నిమార్లు బేటా చెల్లించిననూ ప్రతివాదికి సమను అమలు జరిగియుండలేదు. కావున శ్రీ కోర్టు వారు ప్రతివాదికి దావా సమను పత్రికా ముఖముగా ప్రచురణ పరిపించుట ద్వారా అమలు జరుపుటకు ఉత్తర్వులు దయచేయించియున్నారు. కావున ప్రతివాది ది. 25.03.2024వ తేదీన ఉదయం గం. 10.30 ని॥లకు తాను స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై కోర్టు వారికి తన సంజాయిషీని తెలుపుకొన వలసియున్నది. వాయిదా రోజున ప్రతివాది కోర్టుకు రాని ఎడల శ్రీ కోర్టు వారు ప్రతివాదిని ఎక్స్ పార్టీ చేసి తన పరోక్షమందు దావాను తీర్మానించెదరని శ్రీ కోర్టు వారి సంజాయిషీ పొంది పత్రికా ముఖముగా ప్రచురణ చేయించడమైనది.

(కోర్టు వారి అనుమతితో)
వాయిదా: ది.25-03-2024
శ్రీ నాగుబండి రామకృష్ణ,
తిరువూరు **అడ్వకేట్, తిరువూరు.**
27.02.2024 సెల్.నెం. **9885636625**

నోటీసు
మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఒంగోలు
IP No: 20/2022

Between
మువ్వల నరసింహారావు .... పిటిషనర్
వర్సెస్
కటకం వెంకట శేషగిరి రావు మరియు వగైరాలు .....రెస్పాండెంట్స్

To
1) కటకం వెంకట శేషగిరిరావు, తండ్రి సుబ్రహ్మణ్యం.
2) కటకం వెంకట నాగరత్నకుమారి భర్త వెంకట శేషగిరిరావు
3) అద్దంకి దుర్గాలక్ష్మీ భర్త మంగయ్య
4) అద్దంకి వెంకట నాగ రంజిత్ కుమార్ తండ్రి మంగయ్య
పై వారి అందరి నివాసం
డోర్ నెంబర్ 29-23-281/1,తాడేపల్లి వారి స్ట్రీట్,
OPP : అమ్మణ హాస్పిటల్, సూర్యారావుపేట,
విజయవాడ.

పై తెలుపబడిన దివాలా పిటిషన్ యందు రెస్పాండెంట్స్ ఒకటి నుండి నాలుగు వరకు గల రెస్పాండెంట్స్ కు పలుమార్లు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపియున్నను జారీ కానందున శ్రీ కోర్టు వారు పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసు తెలియ పరుచుటకు ఆర్డర్ వేసి ఉన్నారు కావున పైన తెలపబడిన 1 నుండి 4 వరకు గల రెస్పాండెంట్స్ ఈ పేపర్ ప్రకటనను నోటీసు గా భావించి తేదీ 27-03-2024 న ఉదయం గం 10.30 ని లకు శ్రీ కోర్టు వారి సమక్షము నందు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలు తెలియపరచు కొనవలెను లేని యెడల మీ పరోక్షముగా తీర్మానింప బడుదురు.

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //
వాయిదా తేది : 27-03-2024
ఒంగోలు
తేది : 26-02-2024 **ఇట్లు**
పిట్టల లక్ష్మయ్య
న్యాయవాది ఒంగోలు
సెల్ : 9848835099

IN THE COURT OF THE VII ADDL. SENIOR CIVIL JUDGE VIJAYAWADA
E.P.NO. 78 OF 2023
IN
O.S.NO. 65 OF 2021

Between :
Botta Sita Ratnam Kumari ...Petitioner
And
1. M/s Harini Hospitality Services, Vijayawada, Rep. by its Managing Partner, Harini Nandigam, D/o. Ajay Kumar, Business, Resident of D.No.40-1-60, Municipal Ward No.28/3, Revenue Ward No.11, Block No.5, N.T.S.No.123, Near Benz Circle, Bandar Road, Vijayawada, Vijayawada JCJC. .
2. Haiti Nandigam, D/o. Nandigam Ajay Kumar, Hindu, Aged:32 years; Business, Resident of D.No.40-1-60, Municipal Ward No.28/3, Revenue Ward No.11, Block No.5, N.T.S.No.123, Near Benz Circle, Bandar Road, Vijayawada,.Vijayawada JCJC.
3. Nandigam Santhoshi, D/o. Sudhakar, 28 years, Business,R/o.D.No.52-1/7-1, 1st Floor, 2nd Cross, NTR Colony, Gunadala, Vijayawada.
4. Nandigam. Ajay Kumar, S/o Satyanarayana, 61 years, Business, R/o.D.No.40-1.-60, Municipal Ward No.28/3, Revenue Ward No.11, Block No.5, N.T.S.No.123, Near Benz Circle, Bandar Road, Vijayawada.
5. Nandigam Sudhakar, S/o. Uma Maheswara Rao , 62 years, R/o. D.No.52-1/7-1, 1st Floor, 2nd Cross, NTR Colony, Gunadala, Vijayawada.
...Respondents

NOTICE ISSUED AS PER THE ORDERS OF THE HONOURABLE COURT DATED 21.02.2024

Please take notice that the above case stands posted to 06.03.2024 for notices of the respondents/JDR's and you are directed to attend the court at 10:30AM on 06.03.2024, either in person or through advocate otherwise the matter will be decided in your absence.

By Order of the Court
Sri S. Bala Gopal, B.L.,
Advocate,
S3, 1st Floor, Manasa Complex,
Opp. To I.V.Palace, Prakasam Road,
Vijayawada-520002.

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.54/VMC/CDB/2023-24, Dt.28-02-2024

Providing BT surface with Hotmix process to Davu Buchaya Colony roads No.2,3,4,5,6 & 7th in 30th Division. (VMC General Funds) (Total Works-1)- Est Amount 49.81 Lakhs.

All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of

Further details and any corrigendum can be seen @ www.tender.apeprocurement.gov.in.

S/d- For COMMISSIONER

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రెవిన్యూ శాఖ
కలెక్టరు వారి కార్యాలయము, కృష్ణాజిల్లా
మచిలీపట్నం.

షార్ట్ టర్మ్ టెండర్ ప్రకటన

రెవెన్యూ శాఖ, కృష్ణాజిల్లా, మచిలీపట్నం వారి టెండర్ నోటీసు నం. ఆర్.సి.కోఆర్డినేషన్-5 /1307/2023, తేదీ 24.02.2024 ప్రకారం సాధారణ ఎన్నికలు 2024 కొరకు స్టేషనరీ మరియు ఇతర వస్తువులు సరఫరా చేయుటకు టెండర్లు పిలిచియున్నారు. కావున ఆసక్తి గల ఏజన్సీస్/కంపెనీ వారు కానీ, మరెవరైనా కానీ సీల్డ్ కవర్ ద్వారా టెండర్ ను ది. 07-03-2024 వ తేదీ మధ్యాహ్నం గం. 3.00 లోగా కలెక్టరు వారి కార్యాలయము, మచిలీపట్నం నందు వుంచిన డబ్బా నందు వేయవలెను. మరింత వివరములు కొరకు కలెక్టరు వారి కార్యాలయము, కో-ఆర్డినేషన్-విభాగము, ఫోన్ నం. 9849903988 ను సంప్రదించగలరు.

సం/- గీతాంజలి శర్మ, ఐ.ఎ.యస్.,
కలెక్టర్ వారి తరపున,
కృష్ణాజిల్లా, మచిలీపట్నం.

జిల్లా విపత్తు స్పందన మరియు అగ్నిమాపక అధికారి వారి కార్యాలయము
ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ.

జిల్లా విపత్తు స్పందన మరియు అగ్నిమాపక అధికారి వారి కార్యాలయము, ఎన్‌టిఆర్‌జిల్లా, విజయవాడ. సోనోవిజయ్ ఎదురుగా, లెనిన్ సెంటర్ దగ్గరలో అరండల్‌పేట, విజయవాడ నందు భవనంలోని గ్రౌండ్‌ఫ్లోర్ నందు 3 షాపులు అనగా షాప్ నెం. 1 292.0 చ.అడుగులు, షాప్ నెం.2 254.0 చ. అడుగులు మరియు షాప్ నెం.3 196.0 చ. అడుగుల విస్తీర్ణంలో 3 సం॥లు లీజుకు ఇచ్చుటకు గాను సీల్డు టెండర్లు కోరడమైనది. టెండరు ఫారం తీసుకోదలచిన వారు అప్లికేషన్ కొరకు రూ.100/- చెల్లించవలసి వుంటుంది. ఈ టెండర్లలో పాల్గొనదలచిన వారు టెండరు ఫారంతో పాటు రూ.500/-ల డి.డి.ను జిల్లా విపత్తు స్పందన మరియు అగ్నిమాపక అధికారి , ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ వారి పేరుమీద గాని లేదా నగదు చెల్లింపుపై గానీ జిల్లా విపత్తు స్పందన మరియు అగ్నిమాపక అధికారి, ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ వారి కార్యాలయంలో టెండర్‌ను దాఖలు చేయవలెను. టెండరు ఫారంలను 01-03-2024 ఉదయం 10-30 గం.ల నుండి 11-03-2024 సాయంత్రం 05-00 గం.ల వరకు జారీ చేయబడును. సీల్డు టెండర్లు దాఖలు చేయు చివరి తేది : 12-03-2024 మధ్యాహ్నం 02-00 గం.ల లోపు జిల్లా విపత్తు స్పందన మరియు అగ్నిమాపక అధికారి, ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ వారి కార్యాలయంలో వుంచిన సీల్డు టెండర్ బాక్స్‌లో వేయవలెను. టెండరు మరియు లీజు నియమ నిబంధనలను జిల్లా విపత్తు స్పందన మరియు అగ్నిమాపక అధికారి వారి కార్యాలయంలో అందుబాటులో వుంచడమైనది. సీల్డు టెండర్లు జిల్లా విపత్తు స్పందన మరియు అగ్నిమాపక అధికారి వారి కార్యాలయం వద్ద తేది : 12-03-2024 మధ్యాహ్నం 03-00 గం.లకు తెరువబడును.

జిల్లా విపత్తు స్పందన మరియు అగ్నిమాపక అధికారి, ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ.

గ్రామపంచాయతీ కార్యాలయం, పొందుగల
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 17/2024 **తేది : 28-2-2024**

ఎన్‌టిఆర్ జిల్లా, మైలవరం మండలం, పొందుగల గ్రామపంచాయతీ నందు కాంట్రాక్టు లేబరు సప్లయ్ నిమిత్తం అనుభవం గల ఏజన్సీ లేదా సప్లయ్ దారుల నుండి 2024-25 ఆర్థిక సంవత్సరం అనగా (ది.01-04-2024 నుండి 31-03-2025వ తేదీ వరకు) ఈ దిగువ షెడ్యూల్‌లో చూపించిన ప్రకారం పనులు చేయుటకుగాను ది. 05-03-2024వ తేదీ మధ్యాహ్నం 2-00 గం.లకు సీల్డు టెండర్లు సదరు గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి వారిచేగాని మరియు వారి అనుమతి పొందిన వారు స్వీకరించబడును. టెండరు దాఖలు చేయు వారు నిర్ణీత టెండరు రుసుము చెల్లించి టెండర్లు దాఖలు చేయవలెను. టెండరుదారుల సమక్షంలో అదేరోజు మధ్యాహ్నం 3-00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు షరతులు ఇతర వివరములకు పంచాయతీ కార్యాలయం పనిచేయు వేళల యందు పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా నిర్వహణ-5 మరియు వీధి దీపాల నిర్వహణ పనులు-1	01-04-2024 నుండి 31-03-2025 వరకు	2000/-

గమనిక : 1) గతంలో అనుభవం వున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) పంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును.

సం/- మహమ్మద్ రఫీ, పంచాయతీ కార్యదర్శి,
పొందుగల గ్రామపంచాయతీ

గ్రామపంచాయతీ కార్యాలయం, వెల్వాడం
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 17/2024 **తేది : 28-2-2024**

ఎన్‌టిఆర్ జిల్లా, మైలవరం మండలం, వెల్వాడం గ్రామపంచాయతీ నందు కాంట్రాక్టు లేబరు సప్లయ్ నిమిత్తం అనుభవం గల ఏజన్సీ లేదా సప్లయ్ దారుల నుండి 2024-25 ఆర్థిక సంవత్సరం అనగా (ది.01-04-2024 నుండి 31-03-2025వ తేదీ వరకు) ఈ దిగువ షెడ్యూల్‌లో చూపించిన ప్రకారం పనులు చేయుటకుగాను ది. 06-03-2024వ తేదీ మధ్యాహ్నం 2-00 గం.లకు సీల్డు టెండర్లు సదరు గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి వారిచేగాని మరియు వారి అనుమతి పొందిన వారు స్వీకరించబడును. టెండరు దాఖలు చేయు వారు నిర్ణీత టెండరు రుసుము చెల్లించి టెండర్లు దాఖలు చేయవలెను. టెండరుదారుల సమక్షంలో అదేరోజు మధ్యాహ్నం 3-00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు షరతులు ఇతర వివరములకు పంచాయతీ కార్యాలయం పనిచేయు వేళల యందు పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	కాలపరిమితి	ధరావత్తు
1. 2. 3.	మంచినీటి సరఫరా నిర్వహణ-2 పారిశుధ్య నిర్వహణ-9 వీధి దీపాల నిర్వహణ పనులు-2	01-04-2024 నుండి 31-03-2025 వరకు	2000/-

గమనిక : 1) గతంలో అనుభవం వున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) పంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును.

సం/- మహమ్మద్ రఫీ, పంచాయతీ కార్యదర్శి,
వెల్వాడం గ్రామపంచాయతీ

పలుచోట్ల టైలర్స్ డే వేడుకలు



గుడివాడలో కొడాలిని సన్మానిస్తున్న టైలర్స్



కంకిపాడులో

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం టైలరే నిర్వహించారు. ప్రధానసెంటర్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో టైలర్స్ పితామహుడు విలియమ్స్ హువే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. యూనియన్ అధ్యక్షుడు గే దెల వెంకట్రావు, సభ్యులు అబ్దుల్ రసూల్, ఎండి ఆదిల్అన్సారీ, వీర వెంకటేశ్వరరావు, వినయ్, శ్రీను, అప్పరావు, అగ్గిరాముడు ఇబ్రహీం పాల్గొన్నారు. ఈసందర్భంగా బోడెప్ర సాద్ వారిని కలసి టైలర్స్ శుభాకాంక్షలు తెలియజేశారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** టైలర్స్ డే సందర్భంగా టంగుటూరి ప్రకాశం టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక సెంటర్లోని ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహం వద్ద టైలర్స్ డే దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. టంగుటూరి ప్రకాశం విగ్రహానికి, కుట్టుమిషన్ సష్టికర్త విలియం హువే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సంఘం అధ్యక్షులు ఆకురాతి సూర్య ప్రకాశ రావు (ఎస్ పి ట్రైలర్) కార్యదర్శి విలురోత్ శంకర్, వైస్ ప్రెసిడెంట్ చిలుకోటి లక్ష్మణరావు, కోశాధికారి రంగా యూనియన్ సభ్యులు రమణ, బాజీ, అజీమ్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా, గన్నవరంలో టైలర్స్ డే వేడుకలను, ఘనంగా నిర్వహించారు. కుట్టు మిషన్, రూపకర్త విలియమ్స్ హౌవే చిత్రపటానికి, పూలమాలవేసి, టైలర్స్ నివాళులర్పించారు. కార్యవర్గ సభ్యులు బి వెంకటేశ్వరరావు, మల్లికార్జున, కె కష్ణయ్య, శ్రీనివాసరావు, బి సుబ్బారావు , బి వెంకట్రావు, రాజా, బాపులాల్, నాని, ఏసు, డేవిడ్, డి సి హెచ్ కష్ణ, పాలయ్య బాబూలాల్, రాము, అన్వార్, ఈశ్వర్, బాండ్స్ వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్ల పంపిణీ : ప్రసాదంపాడులోని వివేకానంద స్కూల్ గ్రౌండ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు.. రూరల్ టైలర్స్ అసోసియేషన్ వారికి 20 కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ప్రపంచ టైలర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బొప్పన హరికష్ణ గారి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో యార్లగడ్డ సొంత ఖర్చుతో రూ.2 లక్షల విలువైన 20 కుట్టు మిషన్లను అందజేశారు. దాసరి శ్రీను, వి. శ్రీనివాసరావు, ఎనికెపాడు రాజు, ఎనికెపాడు శ్రీనివాసరావు, రూరల్ టైలర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** మారిన కాలానికనుగుణంగా దర్జీలు సంఘటితంగా ముందుకు వస్తే వారికి ప్రభుత్వం ద్వారా ప్రయోజనం చేకూర్చేలా కషి చేస్తానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు(నాని) అన్నారు. బుధవారం గుడివాడ టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలు ఎన్జీవో హెూంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కొడాలి నాని టైలర్స్ కుటుంబాలకు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని పరిశీలించి, పరీక్షలు చేయించుకున్న వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇంచార్జ్ వెనిగండ్ల రాము, పట్టణ వైసీపీ అధ్యక్షుడు గొర్ల శీను, సిపిఎం నాయకులు ఆర్ సి పి రెడ్డి, వైసిపి నాయకులు పాలేటి చంటి, అడబాల అప్పారావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** కంకిపాడు మండల టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీర కుమారి టైలర్ షాప్‌లో టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మధు వసంతరావు, కంకిపాడు మండల జడ్పిటిసి బాకీ బాబు, ఎంపీటీసీ చిట్టూరి ప్రసాద్, కంకిపాడు ఉప సర్పంచ్ రాచూరి చిరంజీవి, టైలర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పంచకర్ల రంగారావు, టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు చండిక వీర కుమారి,సీఐటీయూ మండలకార్యదర్శి. తాడంకి. నరేష్, ఉపాధ్యక్షులు తోడుసు శ్రీనివాసరావు, కార్యదర్శి శ్రీపతి ప్రభాకరావు సాయి పాల్గొన్నారు

బుద్ధప్రసాద్‌కు టికెట్ కేటాయించాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : అవనిగడ్డ నియోజక వర్గం అభివద్ధి చెందాలంటే మండలి బుద్ధప్రసాదుకే టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గ టికెట్ ఇవ్వాలని దళిత గ్రాడ్యుయేట్ ఫోరం రాష్ట్ర నాయకులు బుల్లా కిషోర్, టీడీపీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు దిరిశం వెంకట్రావ్ కోరారు. బుధవారం చల్లపల్లిలో బహుజన దళిత నాయకులు మీడియాతో మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలు బాగుపడాలంటే నీతి నిజాయితీ కలిగిన నిస్వార్థ ప్రజా సేవకుడు మండలి బుద్ధప్రసాదుకే ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వాలని చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూసే పెద్దాయనగా ప్రతి ఒక్కరూ అభిమానిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో ఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు తేళ్ల బాబు, రాష్ట్ర దళిత నాయకులు కొమ్ము లాబాను, ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు అనపర్తి ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు


ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో సంకటహర చతుర్దశి పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ గణపతి హెూమ పూజలు బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య జరిగిన, హెూమ పూజల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులతో కలిసి దేవస్థాన ధర్మకర్తల కమిటీ సభ్యులు, వేదపండితులు హెూమగుండంలో పూర్ణా హుతిని సమర్పించారు. లోక కళ్యాణార్థం, మానవాళి హితం కోరుతూ లక్ష్మీ గణపతి హెూమ పూజలు నిర్వహిస్తున్నామని వేదపండితులు తెలియజేశారు.



హెూమంలో పాల్గొన్న భక్తులు

ఎస్‌సి ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : మచిలీపట్నం నియోజక వర్గ ఎస్ సి.ఉద్యోగుల సంక్షేమ సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక బుధవారం స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో జరిగింది. అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శిలుగా నీలా పూర్ణ చంద్ర రావు,గొట్ల చైతన్య బాబు లు ఎన్నికవ్వగా ఉపాధ్యక్షులుగా గుడిపాటి లక్ష్మీ అనురాధా, విజయ కుమారి ,సహాయ కార్యదర్శులుగా కుమారి, సరస్వతి, కనపర్తి కిరణ్ కుమార్ , ఆర్గనైజింగ్ కార్యదర్శిలుగా పెట్ల శ్రీనివాసరావు, కారే అశోక్ కుమార్ . కోశాధికారిగా కనకవల్లి కొండలయ్య , ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జ్యోతిర్మయి, భాగ్యలక్ష్మీ,దోమా చంద్ర శేఖర్ గౌరవ అధ్యక్షులు గా లంకపల్లి రామ చంద్ర రావులను ఏకగ్రవగ ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కర్రా



సునీల్ కుమార్, మద్దాల కష్ణ కుమార్,కోశాధికారి దాసి జయ ప్రకాష్ ముఖ్య అతిధులుగా ట్రెజరీ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అద్యక్షులు పాలడుగుల శోభన్ బాబు జ్యూడిషియల్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పాగోలు జ్యోతీ బస్ సచివాలయ ఉద్యోగుల ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్టి యేసు రత్నం లు పాల్గొన్నారు.

హక్కుల కోసం సంఘటితంగా పోరాడాలి : సిఐటియు



పెనమలూరు : వైయస్సార్ తాడిగడపకు చెందిన 70మంది మున్సిపాలిటీ కార్మికులు సిఐటియు యూనియన్‌లో బుధవారం చేరారు. యలమలకుదురు డొంక రోడ్ లో ఉన్న కామ్రేడ్ ఎలగా లక్ష్మణరావు భవనం వద్ద మున్సిపల్ వర్కర్స్ సిఐటియు కృష్ణా జిల్లా అధ్యక్షులు. సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా సిఐటియు జెండా ఆవిష్కరించి అక్కడినుండి ప్రదర్శనగా పార్థసారథి కళ్యాణ మండపం వరకు వెళ్లి సభ నిర్వహించారు. అనంతరం యనమలకుదురు మున్సిపల్ కమిటీని 8 మందితో ఏర్పాటు చేశారు. బిక్షాలు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పెనమలూరు మండలం సిఐటియు కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం సంఘటితంగా పోరాడాలని, మున్సిపల్ కార్మికులందరూ ఐకమత్యంతో మెలగాలన్నారు. అనంతరం కమిటీని ఎన్నుకున్నారు. తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు ఉపాధ్యక్షురాలు భూకే మేరీ, తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు సహాయ కార్యదర్శి ఎలిసిలజోజి, తాడిగడప సిఐటియు కమిటీ నెంబర్లుగా కంచర్ల విజయ, మొగడాసత్యనారాయణ, భూడావత్. బిక్షాలు, డేగల వెంకటేశ్వరరావు, పైడిపల్లి శ్రీలక్ష్మి, పారావతందుర్గలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తాడిగడప మున్సిపాలిటీ అధ్యక్షురాలు యనమల సరళ, ఎస్‌కె ఖాసిం, చొప్పవరపు రత్నకర్ణ, తాడిగడప మున్సిపాలిటీ కోశాధికారి మధిర ఏడుకొండలు, తాడిగడప మున్సిపాలిటీ కార్యదర్శి. నాగలక్ష్మి, బుజ్జులు. వెంకటరెడ్డి, పాములు తదితరులు పాల్గొన్నారు.

ఎంఇఒపై విచారణ

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండలంలోని ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను వేధిస్తున్న ఎంఇవో-1 జి. వెంకటేశ్వరరావుపై చర్యలు తీసుకోవాలని, ఆర్జెడీకి, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్‌లకు పిర్యాదు చేయగా, విచారణాధికారిగా ఉయ్యూరు డివైఈవో ఐ.పద్మారాణిని నియమించారు. విచారణ సందర్భంగా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఎంఇఓ విక్రత చేష్టలు, తను మాట్లాడిన అసభ్య పదజాలం, వేషధారణ పై చేసిన అసభ్య దూషణలను, కన్నీటి పర్యంతం అవుతూ తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఉపాధ్యాయులు, అనురాధ, ఎం విజయలక్ష్మి, టి శాంతి. సిఆర్ఎంటి లు, ఎన్ కవితా శ్రీ, బి ఇందిర, ఎస్ కుమారి, కో ఆర్డినేటర్ సిహెచ్ శారద, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉదయగిరి శ్రీనివాసరావు (శ్రీరాములు), అటెండర్, జి వెంకటేశ్వరరావు, ఎంఇఓ 2 జే సాంబశివరావులు పద్మారాణి కి వివరించారు.

నూతన సచివాలయాలు ప్రారంభం

ప్రజాశక్తి గుడ్లవల్లేరు : మండలంలోని పురిటిపాడు గ్రామ లో 61.8 లక్షలతో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విన్నకోట గ్రామంలో రైతు భరోసా కేంద్రం నూతన భవనాలను బుధవారం గుడివాడ శాసన సభ్యులు కొడాలి వెంకటేశ్వరావు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక ప్రారంభించారు. ఈకార్యక్రమంలో వై.యస్.ఆర్. పార్టీ నాయకులు దుక్కుపాటి శశి భూషణ్, మండల పరిషత్ అధ్యక్షులు కొడాలి సురేష్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు శాయన వెంకట పూర్ణ రవి కుమార్, గుడివాడ ఎన్.టి.ఆర్. స్టేడియం కమిటి వైస్ చైర్ మెన్ పాలేటి చంటి, గ్రామ సర్పంచ్లు ముత్యాల సాంబయ్య, కాగిత నాగ బాబు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి కోడూరు :** కోడూరు మండలం కోడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన 2 సచివాలయాలు, 2 వెల్నెస్ సెంటర్లు, రైతు భరోసా కేంద్రాన్ని అవనిగడ్డ నియోజకవర్గ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు, యువ నాయకులు సింహాద్రి వికాస్ బాబు చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. అనంతరం ఇరాలి, రామకష్ణాపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామాల్లో సమస్యలు అడిగితెలుసుకున్నారు. అదేవిధంగా రామకష్ణాపురం దగ్గర నూతనంగా 2 కోట్ల 50 లక్షల నిధులతో నూతనంగా ఏర్పాటుచేసిన విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక సంత రోడ్డులో వేంచేసియున్న శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి 71వ వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ముగిసాయి. ముగింపు సందర్భంగా నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కొడాలి నాని బుధవారం ప్రారంభించారు. తొలుత వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే కొడాలి నానికు వేద పండితులు, దేవస్థాన కమిటీ పెద్దలు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ సత్యనారాయణ స్వామివారికి ఎమ్మెల్యే కొడాలి నాని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఎమ్మెల్యే నానికి వేద ఆశీర్వచనాలు అందచేయగా, దేవస్థాన ధర్మకర్తల కమిటీ సభ్యులు స్వామి వారి ఫోటో జ్ఞాపికను అందజేసి ఆలయ సంప్రదాయం ప్రకారం దశ్శాలతో సత్కరించారు. ఈ సందర్భంగా దేవస్థాన అభివద్ధికి ఎమ్మెల్యే కొడాలి నాని 50 వేల రూపాయలు అందచేశారు. అనంతరం దేవస్థాన కమిటీ పెద్దలతో కలిసి ఉత్సవాల ముగింపు అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కొడాలి నాని ప్రారంభించి, భక్తులకు స్వయంగా భోజనాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల కమిటీ చైర్మన్ గుడివాడ గుప్తా , సభ్యులు కొమ్మనబోయిన రవిశంకర్, గుడ్లవల్లేరు వైస్ ఎంపీపీ సాయన రవి, గుడివాడ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను,వైసిపి నాయకులు పాలేటి చంటి, అడబాల అప్పారావు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఎస్ వి ఎల్ క్రాంతి కళాశాలలో 2023ు- 2024 విద్యా సంవత్సరంలో నూటికి నూరు శాతం హాజరైన 25 మంది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. బుధవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో అవనిగడ్డ సర్కిల్ ఇన్స్పెక్టర్ పీవీ త్రినాథ్ చేతుల మీదుగా ఒక్కొక్కరికి రూ 7000 చొప్పున 25 మందికి రూ 1,75,000 అందజేశారు.కళాశాల కరస్పాండెంట్ దుట్టా ఉమా మహేశ్వరరావు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్వి నాగేశ్వరరావు, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

సిఎం సభను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-పమిడిముక్కల : పామర్రు నియోజకవర్గంలో జరిగే విద్యా దీవెన కార్యక్రమానికి పమిడిముక్కల మండలం నుండి అందరూ హాజరు కావాలని మండల ఉపాధ్యక్షులు గంజాల సీతారామయ్య అన్నారు. బుధవారం ఆయన కృష్ణాపురంలో మాట్లాడుతూ మార్చి 1వ తేదీన జరిగే విద్యాదీవెనవన కార్యక్రమానికి మండల వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు మహిళలు పాల్గొనాలని కోరారు. కృష్ణాపురం గ్రామ అభివద్ధి కట్టుబడి ఉన్నామని, పాఠశాల నిర్మాణం, అంగన్వాడి భవనం అభివద్ధి, తాగునీటి సమస్య లేకుండా బోర్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు.

టొయోటా మోటార్స్‌తో హిలక్స్ భాగస్వామ్యం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఇండియన్ సూపర్ కార్ రేసింగ్ లీగ్‌తో టొయోటా కిర్లోస్కర్ మోటార్స్ హిలక్స్ సంస్థతో భాగస్వామి ద్వారా ఆటోమొబైల్ రంగాన్నిబలోపేతం చేస్తున్నట్లు సంస్థ రీజనల్‌ఇన్‌ఛార్జి ప్రతాప్ కె.కుమార్ తెలిపారు. నగరంలోని టయోటా కిర్లోస్కర్ డీలర్ షిప్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన వివరాలను తెలియచేశారు. మోటార్ స్పోర్ట్స్, ఆటోమొబైల్ ఔత్సాహికులకు, కొత్తప్రమాణాలను అందించడంలో ఈ భాగస్వామ్యం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.

పోలీస్‌స్టేషన్‌లో ఇంటర్ పరీక్షా పత్రాలు

ప్రజాశక్తి- నందిగామ : ఇంటర్మీడియట్ మొదటి, రెండో సంవత్సరం క్వశ్చన్ పేపర్స్ బుధవారం నందిగామ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాయి. మార్చి ఫస్ట్ నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మార్చి ఫస్ట్ వరకు నందిగామ పోలీస్ స్టేషన్లో నందిగామ పోలీసులు భద్రపరచారు.

2న బిసిల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మార్చి 2న గాంధీ నగర్ లోని శ్రీరామ ఫంక్షన్ హాల్ లో జరగనున్న 139 బీసీ కులాల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడు బెజవాడ గణేష్ బుధవారం ఒక ప్రకటనలో బీసీలకు పిలుపు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి జోగి రమేష్, ఎంపీ కేశినేని నాని, ఎంఎల్ఎ వెలంపల్లి శ్రీనివాసరావు, దేవినేని అవినాష్ తదితరులు పాల్గొన్నారు

తాగునీటి కష్టాలు మొదలు





ప్రజాశక్తి - నందిగామ : వేసవి కాలం సమీపిస్తుండటంతో నందిగామలో మంచినీటి కష్టాలు మ్నొదలయ్యాయి. తాగు నీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంచి నీటి ట్యాంకర్ల యజమానులకు బిల్లులు పెండింగ్ వుండటంతో కాంట్రాక్టు ట్రాక్టరు యజమానులు సక్రమంగా మంచి నీరు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. నందిగామ మున్నేరు పూర్తిగా ఎండిపోయి ఎడారిని తలపిస్తుంది. మున్నేరులో వేసిన మంచి నీటి బోర్‌లకు నీరు అందక తాగునీటి ఎద్దడి నెలకొంది. అడపాదడపా ఒకసారి మంచి నీరు వస్తుండటంతో ప్రజలు తాగునీటి కోసం రోడ్డు ఎక్కి ఆందోళనలు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఒక్కొక్క మంచి నీటి క్యాన్ పది రూపాయల నుండి నలబై రూపాయల వరకు వెచ్చించి తాగవలసిన పరిస్థితి ఏర్పడింది. నందిగామ రాఘవాపురం డొంకలో, గోవర్ధన గార్డెన్‌లో 30 కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. డివిఆర్ కాలనీ, ఉమా కాలనీ, అనాసాగరం జగనన్న కాలనీ, హనుమంతు పాలెం జగనన్న కాలనీలకు అడపాదడపా ట్యాంకర్ల ఇస్తున్నా అరకొరే. గాంధీ సెంటర్, భారత్ టాకీస్ సెంటర్, ఇంకా పలు చోట్ల పైపు లైన్లు లీకులవుతున్నాయి. మంచి నీటి ఎద్దడి నివారించాలని సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పలుమార్లు నందిగామ మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళనలు చేసినా మున్సిపల్ పాలకవర్గం, అధికార యంత్రాంగం పట్టించుకున్న దాఖలాలు లేవు.

నందిగామలో 50 వేలకు పైగా జనాభా

నందిగామలో 50 వేలకు పైగా జనాభా వున్నారు. ప్రస్తుతం నందిగామలో కొత్త, పాత మునేరు, కీసర పథకాలు, కాట్రేనిపాడు సిపిడబ్ల్యు స్కీమ్ నీరు మాత్రమే వస్తుంది. ఒక్కొక్కరికి 135 లీటర్ల నీరు పంపిణీ చేయాల్సి ఉండగా రెండు మూడు రోజులకు ఒకసారి 75 లీటర్ల నీరు ఇస్తున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో నీరు అందటం లేదు. నందిగామ పట్టణంతో పాటు అనాసాగరం, హనుమంతుపాలెం తదితర శివారు గ్రామాలకు తాగునీటి ఎద్దడి నెలకొంది. నీళ్ళడబ్బాలతో ప్రజలు తాగునీరు పట్టుకుని తీసుకెళ్తున్నారు. నందిగామ మున్సిపల్ ఎఇ శ్రీనివాసరావు మాట్లాడుతూ బిల్లులు రాకపోవడంతో నందిగామ శాశ్వత మంచి నీటి పథకం పనులు ఆగిపోయాయి. కాంట్రాక్టు సంస్థ పనులు నిలుపుదల చేసింది. రెండు రోజుల ఒకసారి మంచి నీరు ఇస్తున్నామని తెలిపారు. శాశ్వత మంచి నీరు పథకం అందుబాటులో రాగానే నందిగామ ప్రజలకు మంచి నీరు కష్టాలు తీరతాయిని తెలిపారు.

అటకెక్కిన నందిగామ శాశ్వత మంచి నీటి పథకం

ఆసియా మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ బ్యాంకు నుంచి గత ప్రభుత్వం హయాంలో రూ.89 కోట్లు మంజూరయ్యాయి. టెండర్లు ఖరారు కావటంతో 2019 మార్చిలో శంకుస్థాపన చేశారు. వైసిపి ప్రభుత్వ పాలనలో టెండర్లు రద్దు చేసి మళ్లీ పిలిచారు. మరల 2021 అక్టోబర్ 11న అప్పటి పురపాలక శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చేతుల మీదుగా రీ శంకుస్థాపన చేశారు. కాని పనులు చేయడానికి ప్రజాప్రతినిధులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కొంతవరకు పైపులైన్లు వేసి అరవై లక్షల పార్టు బిల్లులు చేసి ఇంజినీరింగ్ అధికారులు పంపించారు. బిల్లులు రాకపోవడంతో ఏడాదిన్నర కిందట గుత్తేదారు సంస్థ పనులు ఆపేసి వెళ్ళిపోయింది.

అనాసాగరం లో మంచి నీటి కష్టాలు తీర్చ లేము : కరి వెంకటేశ్వర రావు



నందిగామ 20వ వార్డ్, ఒకటో వార్డులో మంచి నీటి కష్టాలు తీర్చేందుకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. రెండు కోట్ల వ్యయంతో రక్షిత మంచి నీటి ట్యాంకు నిర్మాణం కేవలం పాలకులు ప్రకటనలకే పరిమితం. రూ.70 లక్షలతో పైపులైన్ల విస్తీర్ణం మొక్కుబడిగానే వుంది.

పలుచోట్ల విజ్ఞాన ప్రదర్శనలు

ప్రజాశక్తి - మైలవరం : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మైలవరంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎల్‌బిఆర్‌సిఇఎ కళాశాల, వివేకానంద, నారాయణ పాఠశాలలో విద్యార్థులకు సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించి విజేతలకు బహుమతులం దజేశారు. ఈ సందర్భంగా ఎల్‌బిఆర్‌సిఎ కళాశాల మేనేజింగ్ ట్రస్టి డాక్టర్ లక్కిరెడ్డి హనుమరెడ్డి మాట్లాడారు. పది అంశాలలో నిర్వహించిన పోటీలలో ఎస్‌ఎస్‌కె స్కూల్ పాఠశాల విద్యార్థి ప్రథమ బహుమతి కింద రూ.2 వేలు నగదు, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థి ద్వితీయ బహుమతి కింద రూ1000, నగదుతో పాటు సర్టిఫికెట్లను అందజేశారు. **జగ్గయ్యపేట:** విజ్ఞాన్ నగర్, కాకాని నగర్ క్యాంపస్‌లలోని విద్యార్థులు సుమారు 400 వివిధ రకాల పరికరాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి మాట్లాడారు. జెయింట్ వీల్, వాటర్ ప్యూరీఫైర్, ఎలక్ట్రిక్ రోబో, వాటర్ ఫౌంటైన్, డోర్ అలారమ్, ఎలక్ట్రిక్ క్విజ్ బోర్డ్, సోలార్ సిస్టం, హైడ్రాలిక్ సిస్టం విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో విజేతలకు బహుమతులందజేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కోసం 10 రోజులుగా విశేషంగా కృషి చేసిన సైన్స్ విభాగం ఉపాధ్యాయ బృందం విజయ్ రవిబాబు, శివకన్య, కృష్ణవేణి, ఉదయశ్రీ, శ్రీలక్ష్మి, రాధిక, విజయలక్ష్మి, రత్నకుమారిలను స్కూల్ యాజమాన్యం ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. తిరుమలగిరి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి విద్యార్థులు లోకాస్ట్ నోకాస్ట్ మెటీరియల్‌తో నీటి శుద్ధి నమోనా యంత్రాన్ని తయారు చేశారు. గాలి పీడనం తో గ్రుడ్డు నీటి సీసాలో కి పంపించే ప్రయోగం చేసి అందరిని ఆశ్చర్య పరిచారు. సైన్స్ డే సందర్భంగా శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రదర్శనలను పాఠశాల ప్రిన్సిపాల్ లావణ్య పరిశీలించారు. **ఇబ్రహీంపట్నం :** జన విజ్ఞాన వేదిక కొండపల్లి శాఖ ఆధ్వర్యంలో కొండపల్లి జనవిజ్ఞాన వేదిక పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం స్థానిక క్రాంతి హైస్కూల్‌లో కొండపల్లి శాఖ అధ్యక్షులు ఎస్.నాగరాజు అధ్యక్షత నిర్వహించారు. క్రాంతి హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు సైన్స్ రూపకాలు నాటికలు సైన్స్ ప్రయోగాలు ప్రదర్శించారు. నిమ్రా విద్యాసంస్థల్లో స్థానిక నిమ్రా విద్యాసంస్థలలో బుధవారం జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కొండపల్లిలోని రవీంద్రభారతి పబ్లిక్ స్కూల్లో సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొన్నారు. కొండపల్లిలో ఉన్న జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక క్విజ్ పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు ప్రవీణ, రమాదేవి పర్యవేక్షణలో సైన్సు దినోత్సవం జరిపారు. **కంచికచర్ల :** గండేపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సైన్సు ఉత్సవాలను నిర్వహించారు. అందులో భాగంగా పాఠశాల విద్యార్థులచే క్విజ్ పోటీలను నిర్వహించి, అందులో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. అనంతరం సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి, విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. స్థానిక శ్రీ అక్షర ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, పరిటాల పరిధిలో గల అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సైన్స్ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. కంచికచర్ల మిక్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ బేసిక్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సైన్స్ క్విజ్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్, సైన్స్ క్రాస్ వర్డ్, షార్ట్ ఫిలిం వంటి పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసిన్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. వంశీ కిరణ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ కార్యదర్శి ప్రొఫెసర్ బసవేశ్వర రావు విచ్చేసి విద్యార్థులకు ఇంజనీరింగ్ లో సైన్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. **తిరువూరు :** నేటి విద్యార్థుల్ని భావిశాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయు లదేనని తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కె.మాధవి అన్నారు. స్థానిక శ్రీనిధి స్కూల్లో జాతీయ సైన్సు దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను ఆమె బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడారు. హైడ్రో ఎలక్ట్రిసిటీ, సేంద్రియ వ్యవసాయం, ఫైర్ అలారం, కిడ్నీ పనిచేసే విధానం, గ్లోబల్ వార్మింగ్, చంద్రయాన్ ప్రయోగాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కిషోర్, ప్రిన్సిపాల్ వెంకట్ నారాయణ, ఉపాధ్యా యులు పాల్గొన్నారు. స్థానిక నాగార్జున, సిద్ధార్థ పాట శాలల్లో ప్రిన్సిపల్స్ కె.నరసింహారావు, ఉప్పల పాటి చక్రపాణి, లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలలో ప్రధానో పాధ్యాయు లు ఎం.హరికృష్ణ అధ్వర్యంలో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిం చారు. **పెనుగంచిప్రోలు :** నిత్యజీవితంలో విజ్ఞాన శాస్త్రం యొక్క ప్రాముఖ్యత చాలా విశిష్టమైనదని పెనుగంచిప్రోలు కెవిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెచ్ ఎం వేగినేటి వెంకట రమణ అన్నారు. బుధవారం నాడు సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. వక్తృత్వ, వ్యాస రచన, చిత్రలేఖనం పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కాంతిపై పలు ప్రయోగాలు చేసి నోబుల్ బహుమతి పొందిన సివి.రామన్ స్ఫూర్తితో విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెంపొందిం చుకోవాలని ఉపాధ్యాయులు తెలిపారు. **రెడ్డిగూడెం:** రెడ్డిగూడెం మండల పరిధిలో గల వివిధ పాఠశాలల్లో సైన్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలో గల గీతాంజలి హైస్కూల్, నారాయణ హైస్కూల్ నందు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా గీతాంజలి హైస్కూల్ కరస్పాం డెంట్ కె.కోటిరెడ్డి మాట్లాడుతూ సైన్స్‌ను అధ్యయనం చేయాలని, సైన్స్‌ను అనుసరించాలని అన్నారు. **ఎడ్యుకేషన్ :** బాలాజీనగర్‌లోని రవీంద్రభారతి పబ్లిక్ స్కూల్ నందు బుధవారం సైన్స్ ఎక్స్‌పో – 2024 నిర్వహించారు. ఈప్రదర్శనను పాఠశాల ఉపాధ్యాయులు కె.సాయి సుందరి, కె.సాయిలత, ప్రిన్సిపాల్ కె.ఎస్.ఎన్.జ్యోతి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు సైన్సు విజ్ఞానాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతోనే తమ పాఠశాలలో ప్రతి ఏటా సైన్స్‌డే సందర్భంగా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహిస్తున్నామని తెలిపారు. తమ పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌కు విద్యార్థుల వద్ద నుండి అపూర్వ స్పందన లభించిందని తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నంలో...



మైలవరంలో విజేతలకు బహుమతులిస్తూ...



పెనుగంచిప్రోలులో పాల్గొన్న విద్యార్థులు



జగ్గయ్యపేట శ్రీచైతన్య పాఠశాలలో ప్రదర్శనను చూస్తున్న ప్రిన్సిపాల్ లావణ్య



రెడ్డిగూడెంలో చిన్నారుల సైన్స్ ప్రదర్శన



విజయవాడ రవీంద్ర భారతి స్కూల్లో సైన్స్ ప్రదర్శన